తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 204 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | ఆదివారం 29 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-







## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి కన్నీటి వీడ్కోలు

- నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్
- ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

**న్యూఢిల్లీ,శాసనసభ :** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు.దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు.త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు.అంత్యక్రియలకు ఢిల్లీ ముఖ్య మంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మిగతా »»4లో

## మన్మోహన్ స్మారకచిహ్నం కోసం కేంద్రం స్థలం కేటాయిస్తుంది...

### అయినా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది: కిషన్ రెడ్డి

- మాజీ ప్రధానులకు నిబంధనల ప్రకారమే స్మారక స్థల కేటాయింపు ఉంటుందన్న కిషన్ రెడ్డి
- ఖర్గేకు, మన్మోహన్ కుటుంబ సభ్యులకు అమిత్ షా కూడా తెలిపారన్న కేంద్రమంత్రి
- కాంగ్రెస్ రాజవంశానికి చెందని ఆ పార్టీ ప్రధానులను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శ



**శాసనసభ / హైదరాబాద్ :** మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం కోసం కేంద్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయిస్తుందని,ఇది మాజీ ప్రధానులందరికీ నిబంధనల ప్రకారమే జరుగుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. మన్మోహన్ సింగ్ మరణాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు.ఇది తమను నిరుత్సాహ పరిచిందన్నారు.మన్మోహన్ అంత్యక్రియల విషయంలో తన వైఖరితో బీజేపీ ప్రభుత్వం ఆయనను అవమానించిందని,అంత్యక్రియలను అధికారిక స్మశాన వాటికలో కాకుండా నిగంబోధ్ ఘాట్ వద్ద జరిపిందని కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది.

మిగతా »»4లో

## హైడ్రా కూల్చివేతలు ఆగవు... కానీ ఆ తర్వాతే

- రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విషయంలో హైడ్రాకు ఓ ప్లాన్ ఉందన్న రంగనాథ్
- మూసీ రివర్ ఫ్రంట్‌కు తమకు సంబంధం లేదని వెల్లడి
- ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెస్తామన్న హైడ్రా కమిషనర్

**శాసనసభ/హైదరాబాద్ :** హైడ్రా కూల్చివేతలు ఆగవని...చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించిన తర్వాత మళ్లీ కూల్చివేతలు మొదలు పెడతామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...

మిగతా »»4లో



## తాను వరల్డ్ టైటిల్ గెలిచిన చెస్ బోర్డును ప్రధాని మోదీకి కానుకగా ఇచ్చిన గుకేశ్



4లో

- ఇటీవల చెస్ లో ప్రపంచ విజేతగా అవతరించిన డి.గుకేశ్
- ఫైనల్లో చైనా గ్రాండ్ మాస్టర్ డింగ్ లిరెన్ పై అపూర్వ విజయం
- నేడు ఢిల్లీలో ప్రధాని మోదీని కలిసిన గుకేశ్

## ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో డబ్బు చెల్లింపుతో నాకేం సంబంధం లేదు: హైకోర్టులో కేటీఆర్ అఫిడవిట్

- ఒప్పందాల అమలు, డబ్బు చెల్లింపుతో తనకు సంబంధం లేదన్న కేటీఆర్
- ఒప్పందం అమలులో విధానపరమైన అంశాలను చూసే బాధ్యత మంత్రిగా తనది కాదని వెల్లడి
- రూ.10 కోట్లు దాటే చెల్లింపులకు కేబినెట్ అనుమతి తీసుకోవాలని హెచ్ఎండీఏ నిబంధనల్లో లేదన్న కేటీఆర్




**శాసనసభ / హైదరాబాద్ :** ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో డబ్బు చెల్లింపుతో తనకు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన హైకోర్టులో ఈరోజు అఫిడవిట్ సమర్పించారు.ఈ-కార్ రేసింగ్ కేసుపై ఏసీబీ విచారణ జరుపుతోంది.అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్వాష్ పిటిషన్‌పై ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది.దీంతో కేటీఆర్ ఈరోజు రిప్లై ఇస్తూ అఫిడవిట్ దాఖలు చేశారు. ఒప్పందాల అమలు,డబ్బు చెల్లింపుతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఈ అఫిడవిట్‌లో పేర్కొన్నారు.

»»4లో

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

- కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్
- మద్దతు ధరపై రూ.400 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్న హరీశ్ రావు
- ప్రభుత్వం కంది రైతుల విషయంలో నిర్లక్ష్యం వీడాలన్న మాజీ మంత్రి



**శాసనసభ/హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ రాశారు. రాష్ట్రంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మద్దతు ధరపై రూ.400 బోనస్ ఇచ్చి కంది రైతులను ఆదుకోవాలన్నారు.తెలంగాణలో దాదాపు 6 లక్షల ఎకరాల్లో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల కందులు ఉత్పత్తి అయ్యే అవకాశముందన్నారు.

మిగతా »»4లో

## ఈడీ విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సిందే



**శాసనసభ/హైదరాబాద్ :** ఫార్ములా ఈ - కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ విచారణను ఎదుర్కోవాల్సిందేనని మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం, ఆర్బీఐకి చెప్పకుండా కోట్ల రూపాయలను విదేశీ కంపెనీకి తరలించినందుకే కేటీఆర్‌పై ఈడీ కేసు నమోదు చేసిందని అన్నారు.

»»4లో

## రైతు భరోసాపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కీలక వ్యాఖ్యలు!

- సంక్రాంతి నుంచి ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్న మంత్రి
- సాగు విస్తీర్ణాన్ని రిమోట్ సెన్సింగ్ ద్వారా గుర్తించేలా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడి

మిగతా »»4లో



## బీజేపీ,కాంగ్రెస్ పార్టీలపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం

- తమ పార్టీని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుంటుందని విమర్శ
- ప్రజలకు అందిస్తున్న పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపాటు

»»4లో



# పిల్లలకు బైక్ ఇస్తున్నారా... తెలంగాణ పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్



**సికింద్రాబాద్/శాసనసభ డిసెంబర్ 28 :** మైనర్లకు ద్విచక్ర వాహనం ఇస్తే జైలుకు పంపిస్తామని పోలీసులు హెచ్చరించారు. పిల్లలకు బైక్ లు ఇవ్వడంతో మీతోపాటు ఇతరులకూ ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది, మైనర్లు బైక్ లు నడిపి ప్రమాదానికి కారణమైతే ఆ బాధ్యత పేరెంట్స్ దే,పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా జైలుకు వెళ్లక తప్పదన్న పోలీసులు తెలియజేశారు.

# ఫేక్ ఐపీఎస్ సూర్య ప్రకాశరావు కథ ఇలా..!



**శాసనసభ / ఏపీ :** పార్వతీపురం మన్యం జిల్లాలో ఇటీవల ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా ఓ నకిలీ ఐపీఎస్ అధికారి పాల్గొన్న సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.41 ఏళ్ల బలివాడ సూర్య ప్రకాష్ అనే వ్యక్తి ట్రైనీ ఐపీఎస్ అధికారిగా వేషధారణ చేసి యూనిఫామ్‌లో పవన్ కల్యాణ్ పర్యటనకు హాజరైనట్టు ఏఎస్పీ దిలీప్ కిరణ్ వెల్లడించారు. అతను పార్కింగ్ స్థలం వద్ద తొలిసారి నిలిపివేయబడినప్పటికీ, కొంత దూరం నడిచి వెళ్ళి మరోసారి కార్యక్రమ స్థలానికి చేరుకున్నాడు. అనంతరం పవన్ కల్యాణ్ వ్యూ పాయింట్ నుంచి శంకుస్థాపన ప్రాంతానికి వెళ్లి ఫొటోలు తీసుకుని వాట్సాప్ స్టేటస్‌లో పెట్టుకున్నాడు.సూర్య ప్రకాష్ నడవడిపై కొందరికి అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతడిని అదుపులోకి తీసుకున్నామని దిలీప్ కిరణ్ తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, పవన్ కల్యాణ్ కార్యక్రమం పూర్తయ్యాక మాత్రమే అతను ఫొటోలు దిగాడని, పవన్ కల్యాణ్ దగ్గరకు వెళ్లలేదని స్పష్టం చేశారు.దర్యాప్తులో సూర్య ప్రకాష్ తండ్రి దత్తిరాజేరులో 9 ఎకరాల భూమి కొనుగోలు చేసినప్పటికీ, రిజిస్ట్రేషన్ చేయించకపోవడంతో ఆ భూమిని సొంతం చేసుకునేందుకు పోలీసు అధికారిగా వేషధారణ చేసినట్టు వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి కారు, ఐడీ కార్డులు, ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

# సాగర్ డ్యామ్‌పై హైడ్రామా!




**శాసనసభ /హైదరాబాద్ :** కృష్ణా బేసిన్‌లోని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు నాగార్జునసాగర్ భద్రతపై శనివారం నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రాజెక్టు భద్రత బాధ్యతను శనివారం ఉదయం సీఆర్‌పీఎఫ్ నుంచి టీజీఎస్పీఎఫ్ తీసుకోగా, సాయంత్రానికి సీఆర్‌పీఎఫ్ తిరిగి తమ అధీనంలోకి తీసుకుంది. డ్యామ్ భద్రతకు సీఆర్‌పీఎఫ్ స్థానంలో పారిశ్రామిక భద్రత బలగాల (సీఐఎసఎఫ)ను మోహరించాలని కేంద్రం నిర్ణయించడం, దీనిపై రెండు తెలుగు రాష్ట్రాలు అభ్యంతరం తెలపడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. డ్యామ్‌ను వీడాలని సీఆర్‌పీఎఫకు కేంద్రం ఆదేశాలివ్వడంతో.. తెలంగాణ వైపు క్యాంపును సీఆర్‌పీఎఫ్ బలగాలు శనివారం ఉదయం ఖాళీ చేశాయి. దీంతో ఆ స్థానంలో తెలంగాణ స్టేట్ పోలీస్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) బలగాలు డ్యామ్‌పై పహారా కాశాయి. అయితే సీఐఎసఎఫ్ అవసరం లేదని తెలుగు రాష్ట్రాలు తేల్చిచెప్పడంతో మళ్లీ సీఆర్‌పీఎఫను వెనక్కి రప్పిస్తూ కేంద్రం ఆదేశాలు వెలువరించింది. మూడు రోజులుగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటుండగా.. యంత్రాంగంతోపాటు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) ఈ విషయాన్ని గోప్యంగా ఉంచింది. జనవరి 21న కేఆర్‌ఎంబీ సమావేశం కానుండడం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణను పూర్తిగా తమకు అప్పగించాలనే తెలంగాణ డిమాండ్‌పై చర్చ జరగనున్న నేపథ్యంలో తాజా పరిణామం కలకలం రేపింది.వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు ఏపీ నిర్వహణలో, నాగార్జునసాగర్ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర నిర్వహణలో కొనసాగుతుండేవి. దాదాపు తొమ్మిదిన్నరేళ్లపాటు ఇలా కొనసాగాయి. అయితే 2023 నవంబరు 29న తెలంగాణ పోలీసు యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైన వేళ.. అర్ధరాత్రి ఏపీ ప్రభుత్వం భారీ పోలీసు బలగంతో సాగర్‌లో ఆ రాష్ట్రం వైపు ఉన్న డ్యామ్ భాగాన్ని ఆక్రమించుకుంది. మరికొన్ని గంటల్లో తెలంగాణలో ఎన్నికలు జరుగునుండగా... జరిగిన ఈ చర్యను తెలుగు రాష్ట్రాల్లోని విపక్ష పార్టీలు తీవ్రంగా తప్పుబట్టాయి. తాము కోరినన్ని నీటిని సాగర్ నుంచి విడుదల చేయనందువల్లే ఈ చర్యకు పాల్పడినట్లు అప్పటి జగన్ ప్రభుత్వం బుకాయించింది. అయితే నీళ్లకోసం ఇండెంట్ సమర్పించకుండా ఇదేం పద్ధతి? అంటూ కృష్ణాబోర్డుతో పాటు కేంద్రం కూడా తప్పుబట్టింది. అనంతరం తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం 2023 నవంబరు 28కి ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని కోరింది. దీనిపై కేంద్ర హోంశాఖతోపాటు కేంద్ర జలశక్తి శాఖ వరుసగా సమావేశాలు నిర్వహించాయి. ఈ క్రమంలో సాగర్ డ్యామ్‌ను అటు ఏపీ అధీనంలో, ఇటు తెలంగాణ ఆధీనంలో కాకుండా.. కృష్ణాబోర్డు పాక్షిక నియంత్రణలోకి తీసుకెళ్లారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులు మాత్రం తెలంగాణ చూస్తోంది.యాజమాన్యానికి సంబంధించిన కార్యకలాపాలన్నింటినీ తమకే అప్పగించాలని తెలంగాణ గుర్తు చేస్తోంది.

# బొల్లారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

### సదుపాయాలు లేని బొల్లారం ఆసుపత్రి రాత్రిపూట అందుబాటులో ఉండని వైద్యులు



**సికింద్రాబాద్/శాసనసభ డిసెంబర్28:** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బొల్లారం ప్రభుత్వ ఆసుపత్రి స్థానిక మల్కాజిగిరి ఎంపీ పర్యటించి అక్కడి ఉన్న సదుపాయాలు,రోగుల యోగక్షేమాలు,వారికి ఎదురవుతున్న ఇబ్బందులను ఎంపీ ఈటల అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిబ్బంది సమస్యల పై కూడా ఆరాతీశారు. అవుట్ పేషంట్ విభాగంలో డాక్టర్స్,సిబ్బంది అందరినీ కలిశారు.ఇన్ పేషంట్ విభాగంలో ప్రతి బెడ్ వద్దకు వెళ్లి రోగులతో మాట్లాడారు.వారికి వచ్చిన జబ్బు,అందుతున్న చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు.బాత్ రూంలు కూడా పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఈటల రాజేంద్ర మాట్లాడుతూఇది కంటోన్మెంట్ పరిధిలో ఉన్న ఆసుపత్రి ఎంపీగా నేను కూడా కంటోన్మెంట్ బోర్డులో మెంబర్ని కాబట్టిడాక్టర్లు,సిబ్బంది, పరికరాలు,మందులు సంపూర్ణంగా అందుబాటులో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తా,ఇదిపురాతనమైన పేరున్న ఆసుపత్రి,ఈ ప్రాంత ప్రజలకి రూపాయి భారం లేకుండా ఆరోగ్యం అందించే ప్రయత్నం చేస్తాననిఈటల రాజేందర్ అన్నారు.

## ఏపీలో పెరగనున్న రిజిస్ట్రేషన్ చార్జీలు రద్దీగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు



**ఏపీ అమరావతి శాసనసభ డిసెంబర్ 28 :** తొలుత జనవరి 1 నుంచి ధరలు పెంచాలనుకున్న కూటమి సర్కారు ఇంకా కసరత్తులులి కొనసాగుతుండడంతో ఆ నిర్ణయం వాయిదా ఈ నేపథ్యంలో, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు భారీగా వస్తున్న ప్రజలు ఏపీలో రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే చార్జీల పెంపుదలపై ప్రతిపాదనలను అధికారులు ప్రభుత్వం ముందుంచారు. జనవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలను అమలు చేయాలని భావించినప్పటికీ, విధివిధానాలపై కసరత్తులకు మరికొంత సమయం పట్టేట్టు ఉండడంతో ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది.ఇక, కొత్త చార్జీల అమలు ఎప్పటి నుంచి అనేది కచ్చితంగా తెలియక పోయిన ప్పటికీ...రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు ఖాయమైన నేపథ్యంలో, ఇవాళ రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు రద్దీతో కిటకిటలాడాయి. చార్జీలు పెంచేంత వరకు ఆగకుండా... ఆస్తుల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కోలాహలం నెలకొంది. సాధారణ దినాలతో పోల్చితే రెట్టింపు సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. కాగా, కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలపై సోమవారం నాడు స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

## అధికారం తగ్గిన వైసీపీ నాయకులకు అహంకారం తగ్గలేదు

### ప్రభుత్వ అధికారి పై దాడి దారుణం బాధిత కుటుంబానికి అండగా ఉంటాం డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



**కడప శాసనసభ డిసెంబర్ 28 :** వైసిపి నాయకులకు అధికారం తగ్గిన ఇంకా అహంకారం తగ్గలేదని.ప్రభుత్వ అధికారిపై దాడి చేయడం చాలా దారుణమైన విషయమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కడప రిమ్స్ లో ఎంపీడీవో జవహర్ బాబు వైద్య సేవలు అందుకుంటున్న విషయాన్ని పరిశీలించి బాధితున్ని శనివారం పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో అధికారుల పై దాడులు చేస్తే సహించమన్నారు.వైసిపీ కి 11 సీట్లు వచ్చినా అహంకారం తగ్గలేదు అన్నారు.అదేవిధంగాఎస్సి, ఎస్టీ కులాలకు సంబంధించిన అధికారుల పై దాడులు చాలా దారుణమైన విషయమన్నారు.ఎంపిడీవో కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు.ఎంపి డివో పై దాడి హెయనియం అయిన చర్యగా తెలిపారు.రిటైర్డ్ అయినా కూడా వదిలిపెట్టమని వైసిపీ నేతలు ఎంపిడివో కుటుంబాన్ని భయభ్రాంతులకు గురించేస్తున్నార అన్నారు.వైసిపీ అహంకారాన్ని తగ్గిస్తాం అని తెలిపారు. జగన్ అనుచరులను అదుపులో పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఇప్పటికే జిల్లా ఎస్పీ కి ఆదేశాలు జారీ అయ్యాయన్నారు.రాయలసీమ లో యువత, ప్రజలు ఇలాంటి దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఇక పైన ఉండదన్నారు.ఎంపిడివో పై దాడి చేసిన సుదర్శన్ రెడ్డి న్యాయవాది.చట్టాలు తెలుసని ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. కాగా సింహాద్రిపురం లో రైతు కుటుంబం ఆత్మహత్య పై సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ను ఆదేశించడం జరిగింది.నిజంగానే రైతు కుటుంబం అప్పుల బాధ తో ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వం తరపున అండగా ఉండి ఆదుకుంటామన్నారు.కార్యక్రమంలో జిల్లా ఉన్న తాధికారులతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులు ఇబ్బంది పాల్గొన్నారు.

# మారేడ్ పల్లి లో గృహిణి అదృశ్యం..



**సికింద్రాబాద్/శాసనసభ డిసెంబర్28:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో గృహిణి అదృశ్యమైన ఘటన మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ నోముల వెంకటేష్ తెలిపిన వివరాల మేరకు వెస్ట్ మారేడ్ పల్లి సంజీవయ్య నగర్ లో నివాసం ఉంటున్న అనిల్ కుమార్, సంగీత దంపతులు.గురువారం ఉదయం పనులకు కోసం వెళ్లిన సంగీత ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు.దీంతో మారేడుపల్లి పోలీస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ సౌమ్య తెలియజేశారు..

# కొత్త పింఛన్లు మంజూరు చేసిన ప్రభుత్వం - ప్రతి నెల రూ.4వేలు



**ఏపీ అమరావతి శాసనసభ డిసెంబర్ 28 :** సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం – స్పౌజ్ కేటగిరి కింద కొత్తగా 5,402 మంది వితంతువులకు పింఛను మంజూరులి ఎన్టీఆర్ భరోసా పథకం కింద అందించే సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సరళీకృతం చేసింది. ఇకపై ఆరేడు నెలలకు ఒకసారి కొత్తగా పింఛన్లు మంజూరు చేసే ధోరణికి స్వస్తి పలికింది. ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోతే వెంటనే భార్యకు ఏ నెలకు ఆ నెలే పింఛను ఇచ్చే విధానాన్ని అమలులోకి తెచ్చింది. దీన్నే స్పౌజ్ క్యాటగిరీగా గుర్తిస్తూ పింఛను మంజూరు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గత నెల నవంబరు 1వ తేదీన శ్రీకాకుళం జిల్లా పర్యటన సందర్భంగా స్పౌజ్ క్యాటగిరీ కింద ఎప్పటికప్పుడు వితంతువులకు పింఛను మంజూరు చేస్తామని ప్రకటించారు.కొత్తగా 5,402 మందికి ఫించన్లు : అందులో భాగంగానే నవంబరు 1వ తేదీ నుంచి డిసెంబరు 15వ తేదీ వరకు కొత్తగా 5,402 మందికి వితంతువు (ఇప్పటికే పింఛను తీసుకుంటున్న భర్త చనిపోయిన వారికి) క్యాటగిరీలో ప్రభుత్వం పింఛను మంజూరు చేసింది. వీరికి డిసెంబర్ 31వ తేదీన రూ.4 వేల చొప్పున పింఛను పంపిణీ చేయనున్నారు. అలాగే గత మూడు నెలల వ్యవధిలో వివిధ రకాల కారణాలతో పింఛను తీసుకోని 50 వేల మందికి సైతం అందించనున్నారు. వీరికి రెండు, మూడు నెలల మొబై కలిపి ఒకేసారి డిసెంబరు 31వ తేదీన పంపిణీ చేయనున్నారు.

# దావత్‌లు బంద్ జేసి.. హాస్టళ్లను దత్తత తీసుకోవాలి



**శాసనసభ / హైదరాబాద్ :** దావత్‌లు, నూతన సంవత్సర వేడుకలను బంద్ చేసి, ప్రభుత్వ హాస్టళ్లను దత్తత తీసుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు.సిద్దిపేటలోని నాసర్‌పుర అర్బన్ రెసిడెన్షియల్ బ్రిడ్జి స్కూలులోని విద్యార్థులకు పవనసుత యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో హరీశ్ స్వెటర్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువజన సంఘాలు, యువతతో పాటు ప్రతి ఒక్కరూ ముందుకువచ్చి ప్రభుత్వ హాస్టల్లోని విద్యార్థులకు సాయమందించాలని సూచించారు.చలికాలం వల్ల హాస్టళ్లలోని విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, విద్యార్థుల సమస్యలు తీర్చేందుకు వివిధ సంఘాలు, దాతలు ముందుకురావాలని కోరారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయని చేతలు గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. 'కంది రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రాష్ట్రవ్యాప్తంగా కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్నట్లు మద్దతు ధరపై 400 రూపాయలు బోనస్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి' అని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ రాశారు.

# కాళేశ్వరం 'ఓ అండ్ ఎం' దైవాధీనం!




**శాసనసభ / హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు 'ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓ అండ్ ఎం)' బిల్లుల వ్యవహారం డైలమాలో పడింది.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి, రుణాలు సమీకరించడానికి ప్రభుత్వం ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రాజెక్టు పూర్తయితే దాని ద్వారా వచ్చే ఆదాయంతో తిరిగి చెల్లిస్తామన్న పూచీతో రుణాలు సమీకరించారు. అయితే ప్రాజెక్టు హెడ్‌వర్క్ ఒకటే పూర్తయింది. ఇందులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టగా వాటి నుంచి రెండేళ్లుగా పంపింగ్ జరగడం లేదు. 2022 జూలై వరదలకు కన్నెపల్లి (మేడిగడ్డ) పంప్‌హౌస్ రక్షణ గోడ కూలి అదనపు టీఎంసీ కోసం తెచ్చిన పంపులు దెబ్బతిన్నాయి. సిరిపురం(అన్నారం) పంప్‌హౌసను వరద ముంచెత్తడంతో మోటార్లన్నీ నీట మునగడమే కాక కీలకమైన ప్యానల్ బోర్డు కూడా దెబ్బతింది. 2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకు కుంగింది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీలు బయటపడ్డాయి.

ఈ నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రంలో కట్టిన ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మాత్రమే ఆదాయం వస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు కార్పొరేషన్ ఖాతాలో నిధులు లేకపోవడంతో ఓ అండ్ ఎం బిల్లుల కోసం అధికారులు ప్రభుత్వంవైపు చూస్తున్నారు. బిల్లులు చెల్లించాలని వర్క్స్ అకౌంట్స్ డైరెక్టర్‌కు ఈ నెల 13, 16, 21న లేఖలు రాశారు. ఈ బిల్లులను గతంలో కాళేశ్వరం కార్పొరేషన్ నుంచి చెల్లించడంతో ఇప్పుడు బడ్జెట్ నుంచి చెల్లించాలా, వద్దా అనేది నివృత్తి చేయాలని వర్క్స్ అకౌంట్స్ డైరెక్టర్ వీ ఫణిభూషణ్ శర్మ ఈఎన్‌సీ (జనరల్)కు లేఖ రాశారు. ప్రధానంగా పంప్‌హౌసల నిర్వహణ, ప్రాజెక్టుల్లో నిరంతర పనులను ఓ అండ్ ఎం కింద చేరుస్తారు. ప్రస్తుతం ఆ బిల్లులు కూడా విడుదలయ్యే అవకాశం లేకపోవడంతో సందిగ్ధత నెలకొంది.

# బీసీలతో కవితకు ఏం సంబంధం?

### ఆమె నాయకత్వం బీసీలకు అవసరం లేదు: ఆది శ్రీనివాస్ మన్మోహన్‌ను భారతరత్నతో గౌరవించాలి: జీవన్‌రెడ్డి



**శాసనసభ / హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్లపై హడావుడి చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అసలు బీసీలతో ఏం సంబంధమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా అంటూ శనివారం ఓ ప్రకటనలో నిలదీశారు. ఆమె నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. జనవరి 3న సభ నిర్వహిస్తామని కవిత అంటున్నారని, బీసీల సభ నిర్వహించడానికి ఆమె ఎవరని ప్రశ్నించారు.దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను భారతరత్నతో గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. సీఎల్పీ మీడియా హాల్లో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని రైతుల రుణాలను ఏకమొత్తంగా మాఫీ చేసింది, ఉపాధి హామీ, సమాచార హక్కు చట్టాలను తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం చేసిందీ మన్మోహనేనని.. హైదరాబాద్‌కు మెట్రో రైల్ రావడంలోనూ ఆయన పాత్ర ఉందని చెప్పారు.

## మన్మోహన్ సింగ్‌కి నివాళి అర్పించిన అమెరికా అధ్యక్షుడు..



**శాసనసభ / హైదరాబాద్ :** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్ బైడెన్ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి నివాళులర్పించారు. భారతదేశానికి తమ సంతాపాన్ని తెలిపారు."ప్రజాసేవకుడు, వినయపూర్వకమైన వ్యక్తి" అని బైడెన్ కొనియాడారు. అమెరికా-భారత్ ద్వైపాక్షిక సహకారం కోసం వ్యూహాత్మక దృష్టి, రాజకీయ ధైర్యాన్ని ప్రదర్శించారని ప్రశంసించారు. "భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ లేరనే బాధలో ఉన్న భారతదేశ ప్రజలతో నేను, జిల్ కలిసి ఉన్నాం. ఈ క్లిష్ట సమయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనికతను మేం గుర్తు చేసుకుంటున్నాము. జిల్, నేను మాజీ ప్రధాని భార్య గురుశరణ్ కౌర్, వారి ముగ్గురి పిల్లకు, భారత ప్రజలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము" అని జోబైడెన్ ప్రకటనను వైట్‌హౌజ్ విడుదల చేసింది.భారతదేశానికి రెండు సార్లు ప్రధానిగా చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ 92 ఏళ్ల వయసులో గురువారం రాత్రి న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో మరణించారు. ఆయన మరణంపై జో బైడెన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. " మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యూహాత్మక దృక్పథం, రాజకీయ ధైర్యం లేకుండా ఈరోజు అమెరికా, బారత్ మధ్య అపూర్వ స్థాయి సహకారం సాధ్యమయ్యేది కాదు" అని ఆయన అన్నారు. యూఎస్-ఇండియా పౌర అణు ఒప్పందం, ఇండో-పసిఫిక్ భాగస్వాముల మధ్య మొదటి క్వాడ్‌ని ప్రారంభించడంలో ఆయన సాయం మరవలేనిదని కొనియాడారు. 2008లో సెనేట్ ఫారిన్ రిలేషన్స్ కమిటీ ఛైర్మన్‌గా, 2009లో వైస్ ప్రెసిడెంట్‌గా మన్మోహన్ సింగ్‌ని కలిసే అవకాశం లభించిందని జో బైడెన్ చెప్పారు. 2013లో న్యూఢిల్లీలో తనకు ఆతిథ్యం ఇచ్చినట్లు గుర్తు చేసుకున్నారు.

## 2024లో హైడ్రా సాధించిన విజయాలు, కూల్చివేతలే కాదు!



**శాసనసభ / హైదరాబాద్:** హైదరాబాద్ నగర పరిధిలో చెరువులు, కుంటలు రక్షణ తోపాటు ప్రభుత్వ స్థలాల రక్షణ, అక్రమ నిర్మాణాల తొలగింపు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా హైడ్రాను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.హైడ్రా ఏర్పడి నాటి నుంచి పలు అక్రమ నిర్మాణాలను కూల్చి సంచలనాలకు తెరతీసింది. ఈ నేపథ్యంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హైడ్రా వార్షిక నివేదికను రంగనాథ్ విడుదల చేశారు.హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిందని ఈ సందర్భంగా రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా చర్యల వల్ల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు, అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పారు. ఇప్పుడు కొత్తగా ప్లాట్లు, ఫ్లాట్లు కొనేవారు జాగ్రత్తగా ఉంటున్నారన్నారు. హైడ్రా ఇప్పటి వరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడిందని రంగనాథ్ తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో సరిహద్దులు, బఫర్ జోన్లు నిర్ణయిస్తున్నామని చెప్పారు. ఎన్ఆర్ఎస్ఈతో సమన్వయం చేసుకుని శాటిలైట్ చిత్రాలు సేకరిస్తున్నామని రంగనాథ్ వివరించారు. ఏరియల్ డ్రోన్ సర్వేలు కూడా తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూములకు జియో ఫెన్సింగ్ చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. చెరువులకు సంబంధించి 2000 నుంచి 2024 వరకు ఉన్న చిత్రాలు సేకరిస్తున్నామని తెలిపారు. నాలాలకు సంబంధించి కూడా క్లిర్లోస్కర్‌తో సమన్వయం చేసుకుంటున్నామన్నారు.హైడ్రాకు ఇప్పటి వరకు 5800 ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. మున్సిపాలిటీల్లో అనధికార నిర్మాణాలకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. డాప్లర్ రాడార్ ఉంటే ఖచ్చితమైన వాతావరణం అంచనాలు సేకరిస్తామని, దాని ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణం సమాచారం తెలిపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. హైడ్రా ఉన్నది కేవలం కూల్చేందుకే అన్నట్లుగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని కమిషనర్ రంగనాథ్ మండిపడ్డారు.ఇళ్ల విషయంలో గతంలో కట్టిన వాటి జోలికి హైడ్రా పోదని రంగనాథ్ స్పష్టం చేశారు. అధికారికమైనా, అనధికారికమైనా గతంలో నిర్మించిన ఇళ్ల జోలికి హైడ్రా వెళ్లదన్నారు. అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను మాత్రం ఉపేక్షించేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తేల్చి చెప్పారు.

## హీరోయిన్ కారు బీభత్సం.. ఒకరు మృతి



**శాసనసభ / హైదరాబాద్ :** ముంబైలో హీరోయిన్ ఊర్మిళ కొఠారే కారు శుక్రవారం రాత్రి బీభత్సం సృష్టించింది. ఈ ప్రమాదంలో మెట్రో ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న కార్మికుడు మృతిచెందాడు. అతివేగంగా కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఊర్మిళా కొఠారే డ్రైవర్ కారును అత్యంత వేగంగా నడిపాడని పోలీసులు పేర్కొన్నారు.నటి ఊర్మిళ కొఠారే శుక్రవారం రాత్రి షూటింగ్ ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్నారు. అయితే డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోయాడు. పోయిసర్ మెట్రో స్టేషన్ సమీపంలో మెట్రో ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులను ఢీకొట్టింది. ఈ సంఘటన కండివలి తూర్పు దగ్గర అర్ధరాత్రి 12.45 గంటలకు జరిగింది. అయితే సంఘటనాస్థలిలోనే ఒక కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. మరో కార్మికుడు గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. అలాగే డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. హ్యుందాయ్ వెర్నా అనే కారు అత్యంత వేగంతో నడుస్తోందని, సరైన సమయంలో ఎయిర్‌బ్యాగ్ తెరుచుకోవడంతో ఊర్మిళ ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఊర్మిళ ఆస్పత్రిలో కోలుకుంటోంది. ర్యాష్ డ్రైవింగ్,నిర్లక్ష్యంతో కార్మికుడి మరణానికి కారణమై నందుకు డ్రైవర్‌పై సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.ఇదిలా ఉంటే ప్రమాదం జరిగిన విషయం ఊర్మిళకు కూడా తెలియదు. ప్రమాదం జరిగిన సమయంలో ఊర్మిళ కారులో నిద్రపోతుంది. సడన్‌గా ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో ఆమె ప్రాణాలతో బయటపడిందని భర్త ఆదినాథ్ కొఠారే తెలిపారు. లేదంటే ఆమె ప్రాణాలు పోయేవని సమాచారం. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఊర్మిళ. మరాఠీ టెలివిజన్, సినిమా నటి, క్లాసికల్ డాన్సర్. దునియాదారి, శుభ మంగళ్ సావధాన్, తి సధ్యా కే కర్తే వంటి మరాఠీ సినిమాలు పేరు తెచ్చాయి. మాయికా, మేరా ససురల్ వంటి హిందీ టీవీ సీరియల్స్, అసంభవ్, ఉన్ పాస్, గోష్టా ఎకా లగ్నాచి వంటి మరాఠీ సీరియల్స్‌లో తన పాత్రలకు ప్రసిద్ధి చెందింది. 2014లో వచ్చిన వెల్‌కమ్ ఒబామా సినిమాతో తెలుగు సినిమారంగంలోకి అడుగుపెట్టింది. 2006లో ఊర్మిళ, ఆదినాథ్ కొఠారే ఇద్దరూ ఒకరినొకరు కలుసుకొని.. శుభ మంగళ్ సావధాన్ అనే మరాఠీ సినిమాలో కలిసి నటించారు. 2011లో వీరిద్దరి వివాహం జరిగింది. 2018లో వారికి ఒక పాప జన్మించింది.

## చంద్రబాబు ఆపకపోతే నా భార్య అరెస్టు-వైసీపీ మాజీ మంత్రి షాకింగ్..!



**శాసనసభ / ఏపీ :** ఏపీ లో కూటమి అధికారంలోకి వచ్చాక తమను టార్గెట్ చేస్తున్నారని వైసీపీ నేతలు గగ్గోలు పెడుతూనే ఉన్నారు. అయితే తాజాగా రేషన్ బియ్యం స్కాం పేరుతో వైసీపీ నేతల్ని ప్రభుత్వం టార్గెట్ చేస్తుండటంతో వీరిలో కొందరు అజ్ఞాతంలోకి కూడా వెళ్లిపోతున్నారు.ఇదే క్రమంలో మచిలీపట్నంకు చెందిన వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం కూడా రేషన్ బియ్యం స్కాంలో ఉందంటూ ఆరోపణలు రావడంతో పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి మరీ వీరి అరెస్టుకు ప్రయత్నిస్తున్నారు.ఈ నేపథ్యంలో వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని ఇవాళ మీడియా ముందుకు వచ్చారు. రేషన్ బియ్యం స్కాంలో తమ కుటుంబం తప్పేమీ లేదన్నారు. తమ గోడౌన్ లో పౌరసరఫరాల శాఖ దాచుకున్న రేషన్ బియ్యం అదృశ్యమైన వ్యవహారంలో టెక్నికల్ గా తమ తప్పేమీ లేకపోయినా నైతిక బాధ్యతగా అధికారులకు సహకరిస్తున్నట్లు పేర్ని చెప్పుకొచ్చారు. అయితే రేషన్ బియ్యం వ్యవహారంలో విచారణ పూర్తి కాకపోయినా సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారని విమర్శించారు. రేషన్ బియ్యం కుంభకోణంలో తన తప్పేమీ లేదని, తన తల్లి మీద ప్రమాణం చేసి చెబుతున్నానని పేర్ని నాని తెలిపారు. ఈ కేసులో తన భార్య జయసుధను అరెస్టు చేయించేందుకు మంత్రి కొల్లు రవీంద్ర ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము ఎక్కడికీ పారిపోలేదన్నారు. తనపై ప్రతీకారం తీర్చుకోవాలని ఇంట్లో ఆడవాళ్లను ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు. గోడౌన్ మేనేజర్ ను అరెస్టు చేసి తన భార్య పేరు చెప్పించాలని ప్లాన్ చేశారన్నారు. రాజకీయ కక్ష ఉంటే తనపై తీర్చుకోకుండా ఇంట్లో ఆడవాళ్లతో ఏం పని అని పేర్ని ప్రశ్నించారు.కొల్లు రవీంద్ర ఎన్నిసార్లు చంద్రబాబును కలిసి తన భార్య జయసుధను అరెస్టు చేద్దామని ఒత్తిడి తెచ్చినా ఆయన మాత్రం ఒప్పుకోలేదన్నారు. చంద్రబాబు మాత్రం మైండ్ చెడిందా, ఆడోళ్లను అరెస్టు చేయడమేంటి? అవసరమైతే పేర్ని నాని,ఆయన కొడుకుని అరెస్టు చేసుకోమన్నా రన్నారు. చంద్రబాబుతో తమకు రాజకీయ వైరం ఉన్నా ఈ విషయంలో మాత్రం ఆయన హుందాగా ప్రవర్తించారన్నారు.

## మన్మోహన్ సింగ్‌కు చివరి సెల్యూట్..!!



**శాసనసభ / హైదరాబాద్ :** ప్రఖ్యాత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి అంత్యక్రియలు ఆరంభం అయ్యాయి. దేశ రాజధానిలోని నిగమ్ బోధ్ ఘాట్ వద్ద అంత్యక్రియలను నిర్వహించనున్నారు.కేంద్ర ప్రభుత్వ అధికార లాంఛనాలంతో ఈ కార్యక్రమం కొనసాగనుంది.డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయస్సు 92 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వరుసగా రెండుసార్లు ప్రధానమంత్రిగా పని చేశారాయన. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్‌గా, కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా, ఆ శాఖ మంత్రిగా పని చేశారాయన. ఆర్థిక వ్యవస్థకు జీవం పోశారు.ఈ ఉదయం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అంతిమయాత్ర ఆరంభమైంది. మిలటరీ వాహనంపై నిగమ్ బోధ్ ఘాట్‌కు పార్థివదేహాన్ని అధికార, సైనిక లాంఛనాలతో తీసుకొచ్చారు. అక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే నివాళి అర్పించారు.భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగ మంత్రి మనీష్ గోబిన్.. ఆయనకు నివాళి అర్పించిన వారిలో ఉన్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సహా పలువురు మంత్రులు, అధికారులు, వివిధ దేశాల ప్రతినిధులు అంత్యక్రియలకు హాజరైన వారిలో ఉన్నారు.ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా.. తదితరులు ఆయన పార్థివదేహానికి నివాళి అర్పించారు. చివరిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బాధాతప్త హృదయంతో నివాళి అర్పించారు. సెల్యూట్ చేశారు. ఆ సమయంలో అందరూ లేచి నిల్చుని మౌనం పాటించారు.

## కేంద్రం మన్మోహన్ సింగ్‌ను భారత రత్నతో గౌరవించాలి..



**శాసనసభ / హైదరాబాద్ :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం భారత రత్నతో గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఏక మొత్తంలో రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కలుగుతుంది అంటే అది.. పారదర్శకతకి సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి మార్గం సుగమం చేసింది ఆయనే.. తెలంగాణతో ఆయనకు ఎంతో అనుబంధం ముడిపడి ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని కొనియాడారు.హైదరాబాద్‌లో ఐటీ ఖ్యాతి పెంచడం.. తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన సేవలు శాశ్వతంగా గుర్తించుకునేలా ఉన్నాయి.. నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. మన్మోహన్ సింగ్‌ని గౌరవించడం అంటే.. పీవీని గౌరవించడమేనని తెలిపారు. మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించింది పీవీ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే.. భారత దేశానికి 10 ఏళ్ల పాటు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు వయసు 92 ఏళ్లు. ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇతర నేతలు, బంధువులు ఆయనకు నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో సిక్కు సంప్రదాయాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

## సంక్రాంతి ప్రయాణికులకు ఆర్టీసీ అదిరిపోయే న్యూస్..!




**శాసనసభ / ఏపీ :** ఈసారి సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో ఏపీఎస్ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి ఏపీకి రావాలనుకునే వారి రద్దీని తట్టుకునేందుకు వీలుగా ఎప్పటిలాగే స్పెషల్ బస్సుల్ని నడపాలని నిర్ణయించింది.ఈసారి సంక్రాంతి సీజన్ లో ఏకంగా 2400 ప్రత్యేక బస్సుల్ని నడపనున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. అలాగే వీటిలో ప్రత్యేక ఛార్జీలపైనా స్పష్టత ఇచ్చేశారు.హైదరాబాద్ నుంచి ఏపీకి సంక్రాంతి సీజన్ లో ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు వీలుగా ఈసారి 2400 ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది. వీటిలో హైదరాబాద్ నుంచి విజయవాడ, తిరుపతి, వైజాగ్ తో పాటు ఏపీలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలకు ప్రత్యేక సర్వీసుల్ని కేటాయించారు. వీటి లక్ష్యం సంక్రాంతికి హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు రావాలనుకునే వారికి వెసులుబాటు ఇవ్వడమే. ఈ ప్రత్యేక బస్సులు జనవరి 9 నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని ఆర్టీసీ పేర్కొంది.అలాగే ఈసారి ఆర్టీసీ స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీల భారం కూడా ఉండబోదని ఏపీఎస్ ఆర్టీసీ ప్రకటించింది. గతంలో పండుగల సందర్భంగా నడిపే ప్రత్యేక బస్సుల్లో ప్రత్యేక ఛార్జీల మోత ఉండేది. కానీ కొంతకాలంగా ఆర్టీసీ ఇలా పండుగల రద్దీని అడ్డుపెట్టుకుని అదనపు ఛార్జీలు వసూలు చేసే విధానానికి చెక్ పెట్టింది. ఈసారి కూడా సంక్రాంతికి అదనపు ఛార్జీలు లేకుండానే రెగ్యులర్ బస్సుల తరహాలోనే ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు చెప్తున్నారు.

## మందుబాబులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్..!




**శాసనసభ / హైదరాబాద్:** తెలంగాణలో మందుబాబులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త సంవత్సర వేడుకలకు సిద్ధమవుతున్న తెలంగాణలో మద్యం షాపుల్ని అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.డిసెంబర్ 31న నిర్వహించే కొత్త సంవత్సల వేడుకల సందర్భంగా మద్యం అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మద్యం షాపులతో పాటు బార్లు, రెస్టారెంట్లు కూడా అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచనున్నారు.తెలంగాణలో కొత్త సంవత్సర వేడుకల్ని ధూంధాంగా జరుపుకునేందుకు మందుబాబులు సిద్ధమవుతున్నారు. వీరికి ఎక్సైజ్ శాఖ శుభవార్త అందించింది. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకూ మద్యం షాపుల్ని తెరిచే ఉంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బార్లు, రెస్టారెంట్లు రాత్రి ఒంటిగంట దాకా వ్యాపారం చేసుకోవచ్చని తెలిపింది. ఈమేరకు ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.మరోవైపు కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలు, ఈవెంట్లకు కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించే స్పెషల్ ఈవెంట్లకు పలు షరతులతో అనుమతులు ఇవ్వాలని నిర్ణయించింది. అయితే పార్టీలు, పబ్ లలో డ్రగ్స్ వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు షరతు పెట్టింది. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించే ఈవెంట్లలో డ్రగ్స్ వినియోగించకుండా చూడాలని అధికారులకు కూడా ఆదేశాలు ఇచ్చింది.డిసెంబర్ 31న అర్ధరాత్రి వరకూ వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు అనుమతినివ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతుందని అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఏడాది పొడవునా జరిగే వ్యాపారంలో మూడో, నాలుగో వంతు వ్యాపారం కొత్త ఏడాది సందర్భంగా జరుగుతుందని తెలుస్తోంది.

## కేటీఆర్ కు ఈడీ సమన్లు-ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో విచారణకు..!

**శాసనసభ / హైదరాబాద్ :** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కు ఇవాళ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఫార్ములా -ఈ కార్ రేసింగ్‌లో ఏసీబీ నమోదు చేసిన కేసు ఆధారంగా ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆయనకు సమన్లు జారీ చేసింది.జనవరి 7న విచారణకు హాజరు కావాలని కేటీఆర్ ను ఈడీ అధికారులు కోరారు. కేటీఆర్ తో పాటు ఏసీబీ ఎఫ్ఐఆర్ లో ఉన్న అప్పటి ప్రభుత్వ అధికారులను కూడా విచారణకు పిలిచారు.ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో నిందితులుగా ఉన్న సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. అరవింద్, బీఎల్ఎన్ రెడ్డిని జనవరి 2, 3వ తేదీల్లో విచారణకు రావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ ఈ నోటీసులు జారీ చేసింది. దీంతో వీరంతా చిక్కుల్లో పడ్డారు.ఫార్ములా ఈ-రేస్ కేసులో తెలంగాణ ఏసీబీ ఇప్పటికే కేటీఆర్ తో పాటు మరో ఇద్దరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ప్రైవేటు కంపెనీ సీఈవో పేరును చేర్చింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించడంతో ఆయన్ను అరెస్టు చేయకుండా ఆదేశాలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఈడీ విచారణకు పిలవడంతో ఏం జరగబోతోందనే ఉత్కంఠ నెలకొంది. ఏసీబీ ఎఫ్ఐఆర్ మీద కేటీఆర్ అరెస్టు కాకుండా హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈడీ అరెస్టు చేసే అవకాశాలూ లేకపోలేదు.



శాసనసభ
ఆదివారం 29 డిసెంబర్ - 2024

## ఆర్ఆర్ఆర్ తెలంగాణ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది..



**శాసనసభ / హైదరాబాద్ :** రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో పురోగతి లభించింది. హైదరాబాద్ నార్త్ పార్ట్‌కి కేంద్ర ప్రభుత్వం టెండర్స్ కాల్ ఫర్ చేసింది. నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ వే కి కేంద్రం టెండర్స్ పిలిచింది. ఈ క్రమంలో.. తెలంగాణ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏడాదిలోనే సాధించిన అద్భుత విజయం అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చొరవ, తన కృషికి దక్కిన ఫలితం ఆర్ఆర్ఆర్ టెండర్లు అని అభిప్రాయపడ్డారు. ఈరోజు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించే రోజు అని తెలిపారు. ఆర్ఆర్ఆర్ తెలంగాణ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. 5 ప్యాకేజీలుగా హైదరాబాద్ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అందుకోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు పిలిచింది. 27-12-2024 నుంచే టెండర్లు అందుబాటులోకి వచ్చాయి. టెండర్ల దాఖలుకు చివరి తేదీ 14-02-2025 (11.30 గంటల). 14-02-2025 తేదీన జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ టెండర్లు తెరవనుంది. ఆర్ఆర్ఆర్ కోసం సీఎం రేవంత్ రెడ్డితో కలిసి అనేకసార్లు కేంద్ర రోడ్డు రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి వినతులు సమర్పించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 2017లో రీజినల్ రింగ్ రోడ్డు ప్రతిపాదించినా.. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పనులు వెనకబడ్డాయన్నారు. 2023 డిసెంబర్‌లో పదవి చేపట్టిన నాటి నుంచి రీజినల్ రింగ్ రోడ్డు కోసం నిరంతరం కృషి చేశానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి భూసేకరణపై అనేక సార్లు కలెక్టర్లతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. ఓఆర్ఆర్ గేమ్ ఛేంజర్ అయితే, ఆర్ఆర్ఆర్ సూపర్ గేమ్ ఛేంజర్ కాబోతున్నదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ఆర్ఆర్ఆర్ కీలక భూమిక పోషించబోతుందని తెలిపారు. రేవంత్ రెడ్డితో కలిసి చేసిన కృషి ఫలించిందన్నారు. తెలంగాణలో గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రీజినల్ రింగ్ రోడ్డు పనులు ఆలస్యం అయ్యాయని ఆరోపించారు. అప్పుడే యుటిలిటీ ఛార్జీలు చెల్లిస్తామని లేఖ ఇచ్చుంటే ఈ పాటికి రీజినల్ రింగ్ రోడ్డు పట్టాలెక్కేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. తాను స్వయంగా ముఖ్యమంత్రిని రిక్వెస్ట్ చేసి యుటిలిటీ ఛార్జీల చెల్లిస్తామని లేఖ రాశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని వివరిస్తే.. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పెద్ద మనసు చేసుకొని యుటిలిటీ ఛార్జీలు కూడా కేంద్రమే చెల్లిస్తుందని హామీ ఇచ్చారని మంత్రి తెలిపారు.

## ర్యాష్ డ్రైవింగ్‌కి మరో యువకుడు బలి..



**శాసనసభ /హైదరాబాద్ :** ఐద్రోజుల క్రితం హైదరాబాద్‌లో ర్యాష్ డ్రైవింగ్ ఓ ప్రాణాన్ని బలి తీసుకుంది. హైదరాబాద్‌లోని రాయదుర్గం పరిధిలో జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో బీటెక్ స్టూడెంట్ శివాని (21) అక్కడికక్కడే మృతి చెందింది. బైక్ పై వెళ్తుండగా స్కోడా కారు అతి వేగంగా వచ్చి ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న యువకుడు వెంకట్ రెడ్డికి తీవ్ర గాయాలు కాగా.. వెనుకాల కూర్చున్న శివాని చనిపోయింది. అయితే.. తాజాగా ర్యాష్ డ్రైవింగ్‌కి మరో యువకుడు బలయ్యాడు. కోకాపేట్ సర్వీస్ రోడ్డులో బైక్ డివైడర్ ను ఢీ కొట్టింది. ఈ క్రమంలో.. బైక్ పై వెళ్తున్న విద్యార్థి స్వాత్విక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మరో విద్యార్థికి తీవ్ర గాయాలు కాగా.. అతని పరిస్థితి విషమంగా ఉంది. వెంటనే గాయపడిన విద్యార్థిని ఆస్పత్రికి తరలించారు. కాగా.. ఈ ఘటనపై సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం అని అన్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణం.. పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు



**శాసనసభ /హైదరాబాద్ :** సిద్ధిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లిలో రేపు మల్లికార్జున స్వామి కళ్యాణం జరుగనుంది. ఈ ఉత్సవం కోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాశీ జగత్ గురు శ్రీ మల్లికార్జున విశ్వరాజ్య శివచార్య మహా స్వామి ఆధ్వర్యంలో 108 మంది వీర శైవ పండితులచే స్వామివారి కళ్యాణం జరుగనుంది. ఈ కళ్యాణోత్సోవానికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. మూడు నెలల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు మల్లన్న కళ్యాణంతో ప్రారంభం కానున్నాయి. మల్లన్న కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా రానున్నారు. అందుకోసం.. పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 50 వేల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా 500 మందికి పైగా పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నారు.

## సంగారెడ్డి పోలీసుల పనితీరు బేష్: ఐజీ



**శాసనసభ /హైదరాబాద్ :** సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బాగుందని మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ అన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాత కేసులను వెంటనే పరిష్కరించేలా పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి రూపేష్ పాల్గొన్నారు.

## బీహార్ సీఎం నితీష్ కుమార్ కొందరి చేతుల్లో బందీ





**శాసనసభ / హైదరాబాద్ :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ విమర్శలు గుప్పించారు. నితీష్ కుమార్.. నలుగురు చేతుల్లో బందీగా ఉన్నారని ఆరోపించారు. నితీష్ కుమార్ మరోసారి కూటమి మారతారా? అంటూ మీడియా అడిగిన ప్రశ్నకు తేజస్వీ స్పందిస్తూ. ఊహాగానాలకు ఎటువంటి ఆధారాల్లేవని అన్నారు. ఆయన ఎప్పుడు ఎక్కడ ఉంటారో ఎవరికీ తెలియదన్నారు. అయితే నితీష్ ముఖ్యమంత్రిగా సమర్థవంతంగా రాష్ట్రాన్ని నడపలేకపోతున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన విషయాల్లో ఆయన సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని, ముఖ్యంగా నలుగురు నేతల చేతిలో ఆయన బందీగా మారారని ఆరోపించారు. అందులో ఇద్దరు ఢిల్లీలో ఉండగా..మరో ఇద్దరు ఆయన పక్కనే ఉన్నారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో బీజేపీతో దోస్తీపై పునరాలోచించుకోవాలని నితీష్‌కు కేజ్రీవాల్ లేఖ రాశారు.. ఇంత జరుగుతున్నా నితీష్ ఎందుకు మౌనం వహిస్తున్నారో తెలిపట్లేదని అన్నారు. దీన్ని బట్టి రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. నితీష్ పాలనలో బీహార్ ప్రజలు ఇంకా ఎన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందో అని ఆందోళన వ్యక్తం చేశారు.

## మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్..మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకు ముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## తాను వరల్డ్ టైటిల్ గెలిచిన చెస్ బోర్డును ప్రధాని మోదీకి కానుకగా ఇచ్చిన గుకేశ్

తెలుగు మూలాలున్న చెన్నై చెస్ ప్లేయర్ డి.గుకేశ్ ఇటీవల వరల్డ్ చాంపియన్ షిప్ గెలుచుకోవడం తెలిసిందే. సింగపూర్ లో జరిగిన వరల్డ్ చెస్ చాంపియన్ షిప్ ఫైనల్లో డింగ్ లిరెన్ పై గుకేశ్ సాధించిన అద్భుత విజయంతో యావత్ భారతదేశం పులకించిపోయింది. 18 ఏళ్ల వయసుకే గుకేశ్ సాధించిన ఘనత చెస్ పండితులను సైతం సమ్మోహితులను చేసింది. కాగా, గుకేశ్ నేడు ఢిల్లీలో ప్రధాని మోదీని కలిశాడు. తాను వరల్డ్ టైటిల్ గెలుచుకునే క్రమంలో ఫైనల్లో ఆడిన చెస్ బోర్డును ప్రధానికి కానుకగా ఇచ్చాడు. దీనిపై ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందించారు. "గుకేశ్ తో సంభాషణ అద్భుతంగా సాగింది. ఇవాళే కాదు, ఇంతకుముందు కూడా చాలాసార్లు అతడితో మాట్లాడాను. అయితే అతడిలో నాకు బాగా నచ్చే అంశాలు అతడి దృఢసంకల్పం, అంకితభావం. అతడి ఆత్మవిశ్వాసం నిజంగా స్ఫూర్తిదాయకం. కొన్నేళ్ల కిందటి ఓ వీడియోలో గుకేశ్ ఏం చెప్పాడో నాకు గుర్తుంది. తాను చిన్న వయసులోనే వరల్డ్ చాంపియన్ అవుతానని చెప్పాడు. తన స్వయంకృషితో దాన్ని సాధ్యం చేసి చూపించాడు. ఆత్మవిశ్వాసం మాత్రమే కాదు, అతడిలో వినయం, సంయమనం కూడా చూడొచ్చు. ప్రపంచ విజేతగా నిలిచిన సమయంలోనూ అతడు ఎంతో ప్రశాంతంగా ఉన్నాడు" అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## హైడ్రా కూల్చివేతలు ఆగవు...కానీ ఆ తర్వాతే

రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ విషయంలో కూడా హైడ్రాకు ఒక ప్లాన్ ఉందని తెలిపారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని చెరువులు, ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడుతుందన్నారు. రెండు వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో హైడ్రా పని చేస్తుందని తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు తమకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. అయినా మూసీ ఆక్రమణలపై కూడా దృష్టి సారిస్తామన్నారు. ఆక్రమణల విషయంలో భూ యజమానులకు మాత్రమే కాదని... కిరాయి దారులకు కూడా నోటీసులు ఇస్తామన్నారు. ప్రస్తుతం చెరువుల పునరుజ్జీవంపై దృష్టి సారించామన్నారు. త్వరలో 12 చెరువులను పునరుద్ధరిస్తామని తెలిపారు. అన్ని చెరువుల ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌ల వివరాలను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. జులై 19కి ముందు అనుమతులు పొంది ఉండి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్న నివాసాలను కూల్చబోమని హామీ ఇచ్చారు. కమర్షియల్ బిల్డింగ్‌లపై మాత్రం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి సోమవారం హైడ్రా కార్యాలయానికి వచ్చి ఎవరైనా ఫిర్యాదులు అందజేయవచ్చని సూచించారు. హైడ్రా ఎవరికీ ఎన్‌వోసీ ఇవ్వదని తెలిపారు. మధురా నగర్‌లో తాము ఉంటున్న ఇల్లు బఫర్ జోన్‌లో ఉందని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని రంగనాథ్ అన్నారు. ఇప్పుడు అక్కడ చెరువు లేదని.. అయినప్పటికీ తాము చెరువు కట్టకు కిలోమీటర్ దూరంలో వెల్లడించారు. నెగిటివ్ ప్రచారం సరికాదని అసహనం వ్యక్తం చేశారు.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం

ఢిల్లీలో తమ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకుంటుందని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఎల్‌జీ సెక్రటరియేట్ తాజాగా విచారణకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమను అడ్డుకోవడానికే ఇవన్నీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలకు తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాము మరోసారి గెలిస్తే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతి నెల రూ. 2,100 ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు అన్ని ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించామని గుర్తు చేశారు. ఇందుకోసం ఇప్పటికే చాలామంది నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. తమ హామీలతో బీజేపీ భయపడుతోందని విమర్శించారు. ఈ పథకాలకు నమోదు ప్రక్రియకు అంతరాయం కలిగించడానికి గూండాలను కూడా పంపించారని ఆరోపించారు. బీజేపీకి మహిళలు, వృద్ధుల సంక్షేమం అవసరం లేనట్లుగా ఉందని ధ్వజమెత్తారు. **ఏం జరిగింది?** సంక్షేమ పథకాల విషయంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని కాంగ్రెస్ నేత, ఢిల్లీ అసెంబ్లీ అభ్యర్థి సందీప్ దీక్షిత్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేయాలంటూ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ఎల్జీ సెక్రటేరియట్ లేఖ రాసింది. కాంగ్రెస్ లేఖ రాస్తే, గవర్నర్ విచారణకు అనుమతించడంపై కేజ్రీవాల్ మండిపడ్డారు.

## ఏపీలో ఆ పెన్షన్ల ఏరివేత- ముహూర్తం ఖరారు..!

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భారీ ఎత్తున పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక వాటిలో కోతలు పెడుతోంది. అయితే గత వైసీపీ ప్రభుత్వం అర్హత లేకపోయినా అక్రమంగా పలువురికి పెన్షన్లు ఇచ్చిందని ఆరోపిస్తున్న కూటమి సర్కార్ వాటి లెక్కలు తేల్చేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా జనవరి 3 నుంచి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో అర్హత లేకపోయినా అక్రమంగా పథకాల లబ్ధి పొందుతున్న వారిపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే నకిలీ రేషన్ కార్డుల ఏరివేతకు పైలట్ ప్రాజెక్టుగా డ్రైవ్ నిర్వహించింది. ఇప్పుడు అక్రమంగా పెన్షన్లు తీసుకుంటున్న వారిపై ఫోకస్ పెడుతోంది. ఇందులో ముందుగా దివ్యాంగుల పెన్షన్లు అక్రమంగా తీసుకుంటున్న వారిపై దృష్టిసారిస్తోంది. తప్పుడు మెడికల్ సర్టిఫికెట్లు పెట్టి ఇలా దివ్యాంగుల పెన్షన్లు తీసుకుంటున్న వారి ఏరివేతకు డ్రైవ్ నిర్వహించబోతోంది. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ వైకల్య ధ్రువపత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందుతున్న వారిని గుర్తించేందుకు జనవరి 3నుంచి ప్రత్యేక వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. వచ్చే ఏడాది ఏప్రిల్, మే వరకు ఈ పరీక్షలు కొనసాగబోతున్నట్లు తెలుస్తోంది. అప్పటి వరకూ కొత్తవారికి వైకల్య ధ్రువపత్రాల జారీని ప్రభుత్వం తాత్కాలికంగా ఆపింది. మరోవైపు ఇలా వైకల్య సర్టిఫికెట్ల జారీలో అక్రమాలకు పాల్పడిన వైద్యులను గుర్తించి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. దీంతో వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

## మన్మోహన్ స్మారకచిహ్నం కోసం కేంద్రం స్థలం కేటాయిస్తుంది...

### అయినా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది: కిషన్ రెడ్డి

ఈ విమర్శలపై కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. నిబంధనల ప్రకారం మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం కోసం స్థల కేటాయింపు జరుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా... ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, మన్మోహన్ కుటుంబ సభ్యులకు తెలియజేశారని, కానీ కాంగ్రెస్ మాత్రం రాజకీయం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాజవంశానికి చెందని (నెహ్రూ, గాంధీ కుటుంబానికి చెందని) ప్రధానులు పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అగ్రనేత ప్రణబ్ ముఖర్జీ వంటి వారిని ఆ పార్టీ నిరంతరం మోసం చేస్తూ... అవమానాలకు గురి చేసిందని ఆరోపించారు. ఈ విషయం చరిత్రే చెబుతోందన్నారు. మన్మోహన్ మరణానికి కాంగ్రెస్ సంతాపం తెలియజేసినప్పటికీ...ఆ పార్టీ ఆయనకు చేసిన అవమానాలను మనం విస్మరించకూడదన్నారు.

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ

కందులకు మద్దతు ధరకు అదనంగా ఇస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో చెప్పిన కాంగ్రెస్... అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా హామీని నెరవేర్చలేదని విమర్శించారు. కందులకు మద్దతు ధర రూ. 7,550గా ఉందని, బహిరంగ మార్కెట్‌లో మాత్రం రూ. 6,500 నుంచి రూ. 6,800 మాత్రమే ఉందన్నారు. దీంతో రైతులు ప్రతి క్వింటాలుకు రూ. 800 వరకు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కంది రైతుల విషయంలో నిర్లక్ష్యం వీడాలన్నారు. కంది కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## ఫార్ములా ఈ-కార్ రేసింగ్ వ్యవహారంలో డబ్బు చెల్లింపుతో నాకేం సంబంధం లేదు: హైకోర్టులో కేటీఆర్ అఫిడవిట్

ఒప్పందం అమలులో విధానపరమైన అంశాలను చూసే బాధ్యత మంత్రిగా తనది కాదని తెలిపారు. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై పర్మిషన్‌కు సంబంధించి సంబంధిత బ్యాంకు చూసుకోవాలని అందులో పేర్కొన్నారు. ఫార్ములా ఈ-కార్ రేస్ ను ప్రమోట్ చేసే ముందు చెల్లింపులకు సంబంధించి లీగల్ ఇష్యూస్ హెచ్‌ఎండీఏ సంస్థ పరిగణనలో ఉంటాయన్నారు. అలాగే రూ. 10 కోట్లు దాటే చెల్లింపులకు కేబినెట్ అనుమతి తీసుకోవాలని హెచ్‌ఎండీఏ నిబంధనల్లో లేదన్నారు. నగర, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఈ వ్యవహారాల్లో తనకు సంబంధం లేదన్నారు.

## రైతు భరోసాపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కీలక వ్యాఖ్యలు!

సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వాలనేది తమ ప్రభుత్వం ఉద్దేశమని, ఈ పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాను వినియోగించబోతున్నట్లు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన రైతు భరోసాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సంక్రాంతి నుంచి రైతు భరోసాను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలను చేపడుతున్నట్లు చెప్పారు. రైతు భరోసా పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటను వినియోగిస్తామన్నారు. గ్రామాల్లో సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలను సేకరిస్తున్నట్లు చెప్పారు. సాగు చేస్తున్న రైతుల పేర్లను వ్యవసాయాధికారులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని గుర్తించేలా ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు.

## ఈడీ విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సిందే

కెటిఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈడీ నోటీసులపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు శనివారం స్పందించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు ఒక్క రూపాయి ఖర్చు చేసినా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈడీ విచారణను కేటీఆర్ కచ్చితంగా ఎదుర్కోవాల్సి ఉంటుందని రఘునందన్ రావు చెప్పారు. దమ్ముంటే తనను అరెస్ట్ చెయ్ అంటూ ట్వీట్ చేసిన ట్విట్టర్ టిలు కేసు నమోదు కాగానే కోర్టుకు వెళ్లాడని రఘునందన్‌రావు ఎద్దేవా చేశారు దమ్ముంటే జైలుకు వెళ్లాలని, జైలు లోపల ఎలా ఉంటుందో చూసి రావాలని సూచించారు.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# శాసనసభ

తెలుగు దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 29 డిసెంబర్ - 2024 ‖ 5పేజీ

## శ్రీ శ్రీ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాన్ని అధిక సంఖ్యలో దర్శిస్తున్న భక్తులు



**చండూర్ డిసెంబర్ 28 (శాసనసభ న్యూస్) :** గట్టుప్పల్ మండల కేంద్రంలో ఉప్పల్ గట్టు వీరభద్ర స్వామి దేవస్థానం లో భక్తులు పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ అభిషేకం పూజ కార్యక్రమంలో ఉప్పల్ గట్టు వీరభద్ర స్వామి దేవస్థానం చైర్మన్ జెల్ల వెంకటేశం ధర్మపత్ని కావ్య గౌరవ అధ్యక్షులు జెల్ల షణ్ముఖి ట్రస్ట్ సెక్రటరీ జెల్ల యోగానందం పాల్గొన్న ప్రముఖ వ్యాపార వేత్త ఇడం సత్యనారాయణ ధర్మపత్ని పద్మ దంపతులు, జెల్ల విష్ణు మూర్తి జెల్ల మారయ్య, జెల్ల అంజయ్య, జెల్ల కృష్ణయ్య, వాసుదేవులు, జెల్లు మధుసూదన్, జెల్ల భావన ఋషి, జెల్ల శ్రీశైలం, ఆలయ అర్చకులు శ్రీ శివానందం అయ్యగారు, జెల్ల సుధాకర్, జెల్ల స్వామి, జెల్ల వీరభద్, తదితరులు దేవుని దర్శించుకున్నారు.

## నిరంతర ప్రజాసేవకుడికి.. డాక్టర్ రేట్ పురస్కారం

### బెంగళూరులో అవార్డు ప్రధాన ఉత్సవంలో డాక్టరేట్ అందుకున్న రాజు నాయక్

### భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు




**యాచారం శాసనసభ న్యూస్ ( డిసెంబర్ 28:.)** మండల పరిధిలో నంది వనపర్తి గ్రామం బొల్లిగుట్ట తండాలో ఓరి పేద కుటుంబంలో జన్మించి, పేదరికంలో జయించి స్వయంకృషితో అంచలంచలుగా ఎదిగి నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, కుల మతాలకతీతంగా పేద ప్రజలకు చేదోడువాతోడుగా నిలిచిన నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్ ను గుర్తించి ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సహకారంతో అత్యున్నత గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. గతంలో సర్పంచిగా సేవలు, ఆయన భార్య ఎంపీపీగా, ఎంపిటిసిగా గ్రామ ప్రజలకు సేవలందించారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. తన అమ్మ పేరుతో ఫౌండేషన్ ద్వారా మరిన్ని పేద ప్రజలకు సేవ చేయాలని సూచించారు. రాజు నాయక్ కు డాక్టరేట్ అవార్డు రావడం మండల ప్రజలందరూ హర్ష వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆశీర్వదించారు.

## యం.సి పి. కాలనీని అభివృద్ధి చేసిన వెదిరే వెంకటరమణారెడ్డికి సన్మానం



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 28 :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని వెంకటేశ్వర కాలని, వెంకటరమణ కాలని ప్రక్కన ఉన్న భూమి కొల్లోజు మాయ చారి. చంద్రమౌళి చారి.పాపచారి ల కుటుంబాలకు చెందిన భూమిని తీసుకొని అభివృద్ధి చేసి అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దిన వెంకట రమణకాలని వ్యవస్థాపకుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి. ఈ సందర్భంగా ఆయనను అభినందించడానికి కొల్లోజు మాయచారి, చంద్రమౌళి చారి, పాపచారి కుటుంబ సభ్యులు అంత కలిసి పెద్ద ఎత్తున విందు ఏర్పాటు చేసి వెదిరె వెంకట రమణారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. కా ఈ కార్యక్రమంలో మయచారి కుటుంబ సభ్యులు,కొల్లోజు జంగాచారి,శంకరాచారి,సత్యంచారి,చంద్రమౌళి చారి కుటుంబ సభ్యులు, వెంకటేశ్వర్లు చారి, రవి కుమార్ చారి,పాపచారి కుటుంబ సభ్యులు, సత్యనారాయణ చారి,వెంకటా చారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 1నుంచి భూభారతి అమలు

**శాసనసభ / హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి నూత న ఆర్వోఆర్ చట్టం 2025 జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ధరణి పోర్టల్ బాధ్యతలు చూస్తున్న టెర్రాసిస్ గడువు డిసెంబర్ 31వ తేదీతో ముగిసిపోనుండగా ధరణి పోర్టల్ కు కాలం చెల్లిపోనుంది.దీంతో భూభారతి పోర్టల్ ను నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ఐసి) పూ ర్తిస్థాయిలో నిర్వహించనుంది. ధరణి పోర్టల్ పూర్తి వివరాలను ఎన్ఐసికి టెర్రాసిస్ బదిలీ చే యనుంది. ఇది పూర్తి కాగానే భూ రికార్డులపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే ధ రణిని అడ్డుపెట్టుకొని కొల్లగొట్టిన భూములలెక్క లు తేల్చాలని ధరణి భూ కుంభకోణంలో పాత్రతో పాటు రెవెన్యూ కీలక అ ధికారుల పాత్రను గుర్తించనున్నారు. ఈ కుంభకోణంలో సుమారు రూ.2 లక్షల కోట్ల ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల పరమైనట్లు ప్రస్తుతం గుర్తించిం ది. ఒక్క హైదరాబాద్ పరిధిలో సుమారు 15వేల ఎకరాలు మాయమయినట్టుగా అధికారులు నివేదిక అందించారు. ఫోరెన్సిక్ ఆడిట్లో ధరణి లా వాదేవీల హిస్టరీ ద్వారా ఈ విషయాలన్నీ వెల్లడి కానున్నట్లు ప్రభుత్వం ఫోరెన్సి క్ ఆడిట్ తర్వాత విచారణ కమిటీ వేసి దోషులను తేల్చే ప్రక్రియను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

### : సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ





**చండూర్ డిసెంబర్ 28 (శాసనసభ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మెకు సిద్ధమవుతామని సిఐటియు చందూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ అన్నారు.తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రెండవ రోజు టోకెన్ సమ్మె సందర్భంగా చండూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సూపరెంటెంట్‌కు నరసింహ కి మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులు సంవత్సరాలు తరబడి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పారిశుద్ధ్య కార్మికుల పని చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం చేయడంలో చేతులు రావడంలేదని గత ప్రభుత్వ హయాంలో అనేక ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంలో నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి ఇప్పటి వరకు పరిష్కారం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారంగా వేతనాలు చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ఐడెంటి కార్డులు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని కొన్ని గ్రామాలలో మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, ఆయా గ్రామపంచాయతీ కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆన్లైన్లో పేరు లేని కార్మికుల పేర్లను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వ మొండివైఖరి విడనాడి వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల సైదులు, చండూరు మండల కార్యదర్శి నాంపల్లి శంకర్, పుష్పలత, అధ్యక్షులు ముంత వెంకటేశ్వర్లు, వెంకటాచారి, కృష్ణయ్య, బిక్షమయ్య, మహేందర్, నాగేష్, కలమ్మ, మల్లయ్య, బిక్షం, నరసింహ, ఏర్పుల సత్తయ్య, కురుమర్తి కృష్ణయ్య, బిక్షమయ్య, సాలయ్య, లింగమ్మ, అంజమ్మ, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

- ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను చిట్యాల మండలానికి కేటాయించాలని డిమాండ్
- చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

**చండూర్ (చిట్యాల) డిసెంబర్ 28 (శాసనసభ న్యూస్) :** శనివారం రోజు చిట్యాల పట్టణ కేంద్రంలో ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో నకిరేకల్ నియోజకవర్గానికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను చిట్యాల మండలానికి కేటాయించాలని విద్యాపరంగా సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలు ఏ విధమైన కళాశాలలో లేనటువంటి విద్య పరంగా అత్యంత వెనుకబడిన చిట్యాల మండలానికి కేటాయించాలని అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మాట్లాడుతూ వెంటనే ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలను చిట్యాల మండలానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని రాజకీయ పార్టీలు తో కలిసి ప్రభుత్వాన్ని ఒప్పించి విద్య పరంగా ఈ ప్రాంతాన్ని




అభివృద్ధి చేసుకోవడానికి రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు కచ్చితంగా కలిసి పోరాడుదాం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్వారోస్ రాష్ట్ర కార్యదర్శి రుద్రవరం సునీల్ అధ్యక్షత వహించగా వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## చండూర్ మున్సిపాలిటీ పరిధిలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో ప్రహరీ గోడ శంకుస్థాపన





**చండూర్ డిసెంబర్ 28 (శాసనసభ న్యూస్) :**
రైతు సేవా సహకార సంఘం చండూరు ఆవరణ లో సంఘం స్వంత నిధులు 13 అక్షలతో ప్రహరీ గోడ నిర్మాణము కొరకు శంకుస్థాపన కార్యక్రమం సంఘం అధ్యక్షులు కోడి సుష్మా వెంకన్న కరములచే జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, డైరెక్టర్లు బోడ ఆంజనేయులు, కట్ట భిక్షం, చింత శకుంతల, మిట్టపల్లి రాజు, చెరుపల్లి ఆంజనేయులు, దుబ్బాక రాములు, బనవత్ ఘంసి రాం, గిరి సత్తయ్య, అచ్చిన శ్రీనివాసులు,డోలె నర్సాజి , మొగుదాల దశరథ, సంఘం సిబ్బంది, సాగర్ రెడ్డి, కొత్తపాటి సతీష్ ,



ఇడికోజు నాగరాజు,పున్న సైదులు,రాంగోపాల్, రామకృష్ణ, జానయ్య,జగదీష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రయాణానికి అడ్డంకిగా మారిన పిచ్చి మొక్కలను తొలగించాలి : కాసాల



**చండూర్ డిసెంబర్ 28 (శాసనసభ న్యూస్) :** గుండ్రపల్లి గ్రామం నుండి లక్కినేని గూడెం వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని రోడ్డు ప్రయాణానికి అడ్డంకిగా మారిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని గుండ్రపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ కాసాల వెంకట్ రెడ్డి కోరారు. శనివారం ఆయన శాసనసభ ప్రతినిధితో మాట్లాడుతూ లక్కినేని గూడెం దగ్గరలోని ఎదురుగడ్డ ప్రాంతంలో ప్రమాదకర మూలమలుపు ఉందని ఈ మూలమలుపు వద్దన పిచ్చి మొక్కలు డాంబర్ రోడ్డుని కప్పి వేయడంతో ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించలేక ఇటీవల ఓ వ్యక్తికి యాక్సిడెంట్ జరిగిందని తెలిపారు. వెంటనే ఈ రోడ్డు మార్గాన్ని ఇరువైపుల వైశాల్యం మేరకు రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు.

## నల్గొండ జిల్లాలో నేర నివేదిక విడుదల చేసిన - జిల్లా ఎస్పీ









**చండూర్ డిసెంబర్ 28 శాసనసభ న్యూస్) :** నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ నేర నివేదిక విడుదల చేశారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం లో నేరాలు - ఘోరాలు పెరిగాయి. 2023 సంవత్సరం లో 7901 కేసులు నమోదు కాగా 2024 సంవత్సరం లో 8695 కేసులు నమోదయ్యాయి అని అన్నారు. మిషన్ పరివర్తన్ తో పలు మార్పులు సాధించామని, రాబోయే రోజుల్లో క్రైమ్ రేట్ తగ్గే విధంగా చర్యలు తీసుకుంటామని, పాత రౌడీ షీటర్లపై ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఎంక్వయిరీ చేసి రౌడీ షీట్ తీసే విధంగా జనవరి లో చర్యలు తీసుకుంటామని, నల్గొండ జిల్లాలో పలుచోట్ల డిఎస్పీ హోదా కలిగిన వారు పలు మండలాలను దత్తత తీసుకొని పలు మార్పులు చేస్తామని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

## జీపును ఢీ కొట్టిన కారు పలువురికి తీవ్ర గాయాలు

### - జీపు బోల్తా గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు




**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 28 :** జీపును ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టగా పలువుకి తీవ్ర గాయాలైన సంఘటన మంచాల మండల పరిధిలో చోటుచేసుకుంది. మంచాల ఇన్స్పెక్టర్ మధు తెలిపిన వివరాల ప్రకారం 27.12.2024 వ తేదీరాత్రి వేలలో కొర్ర శంకర్, బండోత్ లచ్చు, మెగావత్ లక్కు, రమావత్ హీరా, సబావత్ లచ్చిరామ్, అంగోత్ దస్రు, సబావత్ బీకు, సబావత్ హీరా, బీకు, కరమ్‌తోత్ పాండుతో కలిసి జీప్ లో రంగాపూర్ నుంచి ఎల్లమ్మతండాకు వెళ్తున్నారు.AP 29 S 6166 సమయం దాదాపు 8:20 గంటలకు వారు ఎల్లమ్మతండా నర్సరీ సమీపంలోకి చేరుకున్నప్పుడు, రంగాపూర్ వైపు వెళుతున్న స్విఫ్ట్ కారు No TG 11 A T/R 3542 డ్రైవర్ తన కారును అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుతూ ఎదురుగా వస్తున్న జీపును ఢీకొట్టాడు.దీంతో జీపు కిందపడిపోవడంతో పాటు జీపులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి.జీపు డ్రైవర్ సబావత్ భాస్కర్, జీపులో ప్రయాణిస్తున్న రమావత్ హీరా, సబావత్ లచ్చిరామ్, అంగోత్ దస్రు, సబావత్ బీకు, సబావత్ హీరా, కరమ్‌తోత్ పాండు తదితరులకు రక్తస్రావమైన గాయాలయ్యాయి. వెంటనే వారందరినీ ఆస్పత్రికి తరలించారు. నిర్లక్ష్యంగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు కోరగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సి ఐ తెలిపారు.

# నవభారత రూపశిల్పి

## అంబేద్కర్ అవమానించిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- అమిత్‌షా, అదానీలు మోడీ మిత్రులు దేశాన్ని లూటి చేయడానికి విస్తృత అవకాశాలు కల్పిస్తుండు.
- జమిలి ఎన్నికలు ప్రమాదకరం బీజేపీ కేంద్రీకృత పాలనకు ఒడిగడుతుంది
- ఫెడరల్ వ్యవస్థ ఖూనీచేసే కుట్రలు
- రాహుల్ శిష్యుడు రేవంత్‌రెడ్డికి అదానీతో దోస్తి.
- రూ. 100 కోట్లు ఎమోగాని 12 వేల 400 కోట్ల ఒప్పదాల సంగతేంది.







**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 28 :** ఏడాది వియోజత్సవాలు కాదు.. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేసింది.ఫార్మా భూముల విషయంలో ఈ ప్రాంత ప్రజలకు సమాధానం చెప్పాలి.ఎర్రజెండ పోరాట ఫలితమే లగచర్ల రైతులకు న్యాయం రంగారెడ్డి జిల్లా 10వ మహాసభ సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రసంగించారు.దేశ ప్రజల సమానత్వాన్ని కోరుతూ రాజ్యాంగాన్ని రూపొందించిన నవ భారత రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించిన హెూంమంత్రి అమిత్‌షా ను చట్ట సభల నుంచి తొలగించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్రాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం నుంచి తొలగించడమే కాదు, అతనిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా 10వ మహా సభల సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు. అంతకు ముందు ఆర్టీసీ డిపో నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సీపీఐ(ఎం) శ్రేణులు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ , డీ.జీ నర్సింహ్మారావు, పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, సీనియర్ నాయకంలు పి. జంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం రోజున పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను ఉద్దేశించిన చేసిన వాఖ్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిరచిందన్నారు. దేశంలోని 140 కోట్ల ప్రజల మనోభావలను కించపర్చేలా అమిత్‌షా వాఖ్యలు చేశారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ హక్కులతో గద్దెనెక్కి మెడీ మాత్రం అమిత్‌షాను ఒక మాటకుడా అనకుండ మౌనం ప్రదర్శించడం సిగ్గు చేటన్నారు. దేశ ప్రజాస్వామ్యాంకి మూలమైన రాజ్యాంగ నిర్మాతపై అనుచిత వాఖ్యలు చేసిన అమిత్‌షాను చట్ట సభల నుంచి తొలగించాల్సిన బీజేపీ ప్రభుత్వం ఎందకుని ర్లక్ష్యం చేస్తుందో దేశ ప్రజలు గమంస్తున్నారన్నారు. అంబేద్కర్ ఒక కులానీకో మతానికో సంబంధించిన వ్యక్తి కాదు.. దేశ ప్రజలందరు సమానత్వంతో కలిగి ఉండాలని అందరింని ఉద్దేశించి రాజ్యాంగాంరచించిన గొప్ప వ్యక్తి అనిగుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, మధుసూదన్ రెడ్డి, జగదీష్, శోభన్, రాజు, చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు రాంచందర్, సిహెచ్ జంగయ్య, కే జగన్, నర్సిరెడ్డి, అంజయ్య, శ్రీంవాస్ రెడ్డి, శ్యాంసుందర్, మల్లేష్, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్ మెట్టు మండలాల కార్యదర్శులు బుగ్గరాములు, జంగయ్య, ఎర్పుల నర్సింహ్మ, ఇబ్రహీంపట్నం, యంజాల్ మున్సిపల్ పార్టీ కార్యదర్శులు ఎల్లేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి ఇద్దరికీ తీవ్ర గాయాలు






**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 28 :** పెట్రోల్ అయిపోయిన కారును నెట్టుకు వెళుతున్న ముగ్గురు వ్యక్తులను వెనుక నుండి అశోక్ లీలాండ్ బొలెరో వాహనం డి కొట్టగా ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన చింతపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం TS07JF 6040 అనే కారు డ్రైవర్ గా పనిచేస్తూ తేదీ 27-12-2024 (శుక్రవారం ) నాడు మధ్యాహ్నం 3 గంటలకు కారు యొక్క ఓనర్ అయిన నక్క రాజు తన స్నేహితులైన వనం కార్తికేయ, నల్ల వినయ్ కుమార్, ఏ. చరణ్,సమడం దీపక్ లను కారులో ఎక్కించుకొని హైదరాబాదు నుండి వైజాగ్ కాలనీ విహారయాత్రకు తీసుకొని పోయి తిరిగి వైజాగ్ కాలనీ నుండి హైదరాబాద్ కు వస్తుండగా, నిన్న తేదీ: 27-12-2024 రాత్రి 11 గంటల సమయంలో హైవే పైన చింతపల్లి మండలం మదనపురం గ్రామ శివారులో, కారులో పెట్రోల్ అయిపోవడంతో కారు ఆగిపోగా, అతడు కార్ యొక్క ఇండికేటర్స్ వేసుకొని, కార్తికేయ, చరణ్,దీపక్ కారును వెనుక నుండి కారును నెట్టుతుండగా, అతడు కారును పక్కకు పెడదామని వెళుతుండగా, అదే సమయంలో %ూ07ఖచీ%0556 అనే నెంబర్ అశోక్ లీలాండ్ దోస్తు వాహనం యొక్క డ్రైవర్ అయినా దుంప రాములు తండ్రి చిన్న రాములు, బాపూజీ నగర్, (కొండమల్లేపల్లి) కు చెందిన ఆతడు తన వాహనాన్ని అతివేగంగా నడుపుకుంటూ వచ్చి, అతని కారును వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో, కారును నెట్టుతున్న వనం కార్తికేయ తలకు, ఇతర చోట్ల బలమైన గాయాలు కాగా అక్కడికక్కడే చనిపోయినాడు. చరణ్,దీపక్ లకు కూడా బలమైన గాయాలు కావడంతో వారిని చికిత్స కోసం మాల్ లోని లైఫ్ స్టార్ ఆస్పత్రిలో చేర్పించామని గాయాల పాలైన చరణ్ కుమార్ తండ్రి పరమేష్ చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి .యాదయ్య తెలిపారు.

## 30న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు



**శాసనసభ /హైదరాబాద్ :** డిసెంబర్ 30వ తేదీన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి రాష్ట్ర శాసనసభ సంతాపం తెలపనుంది.ఆయన మృతికి ఏడు రోజులు సంతాప దినాలు జరపనున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగత తిలిసిందే. ఈ క్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రత్యేక సమావేశం కానుంది. ఈ సందర్భంగా సభ్యులందరూ మన్మోహన్‌సింగ్ కు నివాళు లర్పించనున్నారు.ఈ మేరకు ఎమ్మెల్యేలకు అధికారులు సమాచారం పంపించినట్లు తెలుస్తోంది.

## మార్కెట్ యార్డులో సాధారణ సమావేశం





**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 28 :** ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులతో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి సాధారణ సమావేశంలో పాల్గొన్నారు. మార్కెట్లో అవసరమైన నూతన భవనం, నూతన షాపుల కేటాయింపు,మున్సిపల్ నుండి అవసరమైన డ్రైనేజ్ కావలసిన నిధులు పై చర్చ,రైతు సమస్యలపై చర్చించారు. మార్కెట్ కమిటీ సభ్యులు సింగిల్ విండో చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ కర్ణాకర్, తాళ్ళ మహేష్ గౌడ్, సుబ్బారి మల్లికా పాండు,దొంతరమౌని రాజు,శివకుమార్ అప్ప,కరుణాకర్ రెడ్డి,తదితర సభ్యులు పాల్గొన్నారు.

## తండ్రిగా ఎంతో గర్విస్తున్నా..

## హిమాన్షు ఇవ్వకుండా దాచేసిన గిఫ్ట్‌పై కేటీఆర్ ఎమోషనల్ ట్వీట్




**శాసనసభ / హైదరాబాద్ :** తండ్రి కొడుకుల మధ్య ఉన్న అనుబంధం మాటల్లో చెప్పలేనిది. చిన్నప్పటి నుంచి తండ్రినే హీరోగా చూసే కొడుకులు ఎంతో మంది ఉంటారు. వాళ్ల కోసం ప్రాణాలు కూడా ఇచ్చేంత ప్రేమ ఉంటుంది.

అయితే.. తమ ప్రేమను కొంత మంది మాత్రమే వ్యక్తపరుస్తుంటారు. చాలా మంది తండ్రి మీద ప్రేమను వ్యక్తపరచకుండా గుండెల్లోనే పదిలంగా దాచుకుంటారు. అందుకు ఎన్నో కారణాలు.. కొందరికి గౌరవం అడ్డొస్తే మరికొందరికి భయం అడ్డుపడుతుంది.. ఇంకొందరికైతే కారణం కూడా ఏమీ ఉండదు.. అయినా "నాన్న ఐ లవ్ యూ" అని చెప్పే ధైర్యం చేయలేక.. ఆ మాటను ఎన్నో సార్లు మౌనంగానే మనసులో చెప్పుకుంటూ ఉంటారు. నిజానికి ఆ మాట బయటికి చెప్పినా.. చాలా మంది తండ్రులు కాస్త ఆశ్చర్యంగానూ, అనుమానంగానూ చూస్తారనుకోండి. బయటికి చెప్పకుండా లోలోపలే పెంచుకునే గౌరవప్రదమైన ప్రేమానురాగాల బంధమే తండ్రి కొడుకుల మధ్య ఉండే అనుబంధం.

అయితే.. చాలా మంది తండ్రీకొడుకులు మాత్రం స్నేహితుల్లా ఉండటం గమనిస్తుంటాం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆయన కుమారుడు హిమాన్షు కూడా అదే కోవకు వస్తారు. వాళ్లిద్దరూ తండ్రీకొడుకులే అయినా బెస్ట్ ఫ్రెండ్స్‌లా ఉంటారు. ఈ విషయం చాలా సందర్భాల్లో వ్యక్తపరిచారు కూడా. అయితే.. తన తండ్రిపై తనకున్న ప్రేమను హిమాన్షు వ్యక్తపరిచే ప్రయత్నం చేశాడు. కేటీఆర్ పుట్టిన రోజున తన ప్రేమను తెలియజేసేలా ఓ గిఫ్ట్ ఇవ్వాలని భావించాడు కానీ.. కొన్ని కారణాల వల్ల ఇవ్వలేకపోయారు.

హిమాన్షుది ఫక్తు రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం అయినప్పటికీ.. అతనికి సింగింగ్ మీద మక్కువ. ఇప్పటికే.. ఓ ఇంగ్లీష్ ఆల్బమ్‌ని తన గాత్రంతో ఆలపించి తన యూట్యూబ్ ఛానల్‌లో అప్‌లోడ్ చేసి.. పలువురి ప్రశంసలు అందుకున్నాడు హిమాన్షు. కాగా.. తనకు ఎంతో నచ్చిన సింగింగ్ రూపంలోనే తండ్రికి బర్త్ డే గిఫ్ట్ ఇవ్వాలని ప్రయత్నించాడు. తండ్రీ కొడుకుల మధ్య ఉన్న అనుబంధాన్ని తెలిపే "యానిమల్" సినిమాలోని నాన్న పాటను తన స్వరంతో ఆలపించాడు హిమాన్షు. అయితే.. అవుట్‌పుట్ తాను అనుకున్న స్థాయిలో రాలేదని భావించిన హిమాన్షు.. ఆ ఆల్బమ్‌ని తండ్రి కేటీఆర్‌కు ఇవ్వకుండానే దాచేశాడు. అయితే.. హిమాన్షు దాచేసిన ఆ ఆల్బమ్‌ను కేటీఆర్ ఇటీవలే వినటమే కాదు.. దాన్ని ట్విట్టర్ వేదికగా అందరితో పంచుకున్నారు కూడా. ఈ మేరకు ఎమోషనల్ ట్వీట్ చేశారు."కష్టతరమైన సంవత్సరంలో నాకు దొరికిన ఉత్తమ బహుమతి. థ్యాంక్యూ బింకు (హిమాన్షు). గాత్రం నచ్చింది. జూలైలో వచ్చిన నా పుట్టినరోజు కోసం నా కొడుకు దీన్ని రికార్డ్ చేశాడు. కానీ అది సరిపోదని భావించి విడుదల చేయకుండా ఆపేశాడు. నేను గత వారమే మొదటిసారి విన్నాను. నాన్నగా చాలా గర్వంగా ఉంది." అంటూ కేటీఆర్ ఆ పాటను ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ మీద నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. తండ్రి కుమారుల మధ్య ప్రేమను తెలిపే ఈ పాటను హిమాన్షు తన గాత్రంతో ఆలపించి.. తనకు తన తండ్రిపై ఉన్న ప్రేమను వ్యక్తపరచటం నిజంగా అభినందనీయమంటూ కామెంట్లు చేస్తున్నారు.

## మన్మోహన్ సింగ్‌తో కేసీఆర్‌కు ఎంతో సాన్నిహిత్యం ఉండేది



**శాసనసభ /హైదరాబాద్ :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు మన్మోహన్ సింగ్‌తో ఎంతో సాన్నిహిత్యం ఉండేదని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.మన్మోహన్ లాంటి మహానుభావుడిని కోల్పోవడం దేశానికి తీరని లోటని అన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ తరపున నివాళులు అర్పించడానికి వచ్చామన్నారు. దేశం మంచిని కాంక్షించే వారిని కోల్పోవడం బాధాకరమని కేటీఆర్ తెలిపారు. దాదాపు రెండు సంవత్సరాలపాటు మన్మోహన్ క్యాబినెట్ లో కేసీఆర్ పని చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఎప్పుడైనా కలిసినప్పుడు ఎంతో ఆప్యాయంగా పలకరించేవారు. తెలంగాణ కోసం మన్మోహన్ సింగ్ దిశా నిర్దేశం చేశారన్నారు. 2004లో క్యాబినెట్లో చేరిన తర్వాత అనేక ఒడిదుడుకులు ఎదురైనప్పుడు మీరు మానసిక స్థైర్యాన్ని కోల్పోవద్దు అంటూ మన్మోహన్ ఎంతో భరోసా ఇచ్చారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటులో న్యాయమైన డిమాండ్ ఉందని కాంక్షించిన నాయకుడు మన్మోహన్ అని తెలిపారు.భారతదేశంలో ఆర్థిక సంక్షోభంలో నుంచి బయట వేయడమే కాకుండా.. ప్రపంచంలోనే మన దేశానికి మంచి పేరు తీసుకురావడం మాత్రమే కాకుండా సౌమ్యుడుగా వివాద రహితుడుగా భారతదేశానికి గొప్ప పేరు తీసుకొచ్చారని తెలిపారు. భారత దేశానికి దిశానిర్దేశం చేయడం మాత్రమే కాకుండా ఒక ఆర్థిక వేత్తగా, ఒక పరిపాలన దక్షుడిగా పేరు తెచ్చుకున్న మహానుభావులు డాక్టర్ మన్మోహన్ సింగ్. ప్రపంచంలో భారత్ దేశానికి వన్నె తెచ్చిన నాయకుడు డాక్టర్ మన్మోహన్ అని కేటీఆర్ అన్నారు. ఏనాడు ఏ వివాదం వివాదం జోలికిపోకుండా కేవలం భారతదేశం బాగోగులు, మంచిది కాంక్షించిన వ్యక్తి, అందరితో కలిసిమెలిసి పనిచేసిన వ్యక్తి అన్నారు.

## శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలు కాదు

## అవి ఇవ్వండి.. తెలంగాణ గవర్నర్



**శాసనసభ /హైదరాబాద్ :** శుభకార్యాలకు వెళ్లినప్పుడు ఉట్టి చేతులతో కాకుండా చాలామంది ఏదో ఒక బహుమతి తీసుకెళ్తుంటారు. రాజకీయ నాయకులో, సిని ప్రముఖుల దగ్గరికి వెళ్లినప్పుడు పూల బొకేలు తీసుకెళ్లటం ఆనవాయతీగా వస్తోంది.చిన్న చిన్న బహుమతులు ఇవ్వటం ఇష్టం లేకనో.. ఇచ్చినా అవి ఎక్కడో పడేస్తారనో.. లేక వాళ్ల స్థాయికి తగిన బహుమతి ఇవ్వలేమనో కారణమేదైనా.. సింపుల్ అండ్ స్వీట్‌గా ఓ పూల బొకే తీసుకెళ్తే కాస్త గౌరవప్రదంగానూ ఉంటుందని అందరూ అదే ఫాలో అవుతుంటారు. అయితే.. పూల బొకేలు, ఖరీదైన బహుమతులు ఇవ్వటంపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు.శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలు కాదు.. పుస్తకాలు తీసుకెళ్లండంటూ తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బుక్‌ఫెయిర్‌ను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శనివారం (డిసెంబర్ 28న) సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిష్ణుదేవ్ వర్మ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంటుందని గవర్నర్ చెప్పుకొచ్చారు. నిరక్షరాస్యుల కోసం కూడా మార్కెట్‌లోకి ఆడియో పుస్తకాలు సైతం వచ్చాయని తెలిపారు.పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోందన్నారు. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్తకాలు ఉంటాయన్నారు. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందేన న్నారు.ఈ-బుక్స్ చదివితే పుస్తకాలు చదివిన ఫీల్ ఉండదని చాలా మంది చెప్తుంటారని తెలిపారు. ఈ- బుక్స్ కంటే కూడా భౌతికంగా పుస్తకాలు చదివితేనే ఎక్కువ మజా ఉంటుందని జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయపడ్డారు. పుస్తకం చదువుతుంటే నేరుగా ఆ పుస్తక రచయితతో మాట్లాడుతున్న భావన కలుగుతుందని వివరించారు. నేటితరం యువత పుస్తకాల వైపు మళ్లేలా పెద్దలు ప్రోత్సహించాలని కోరారు.ఈ క్రమంలోనే.. కీలక పిలుపునిచ్చారు జిష్ణుదేవ్ వర్మ. ఏదైనా శుభకార్యాల్లో పాల్గొన్నప్పుడు పూల బొకేలు, ఖరీదైన బహుమతులు కాకుండా.. పుస్తకాలనే బహుమతులుగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఇలా అయితే.. పుస్తక పఠనం మరింత మెరుగవుతుదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చెప్పుకొచ్చారు.మరోవైపు.. ఆదివారం (డిసెంబర్ 29)తో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ముగియనుంది. ఎన్టీఆర్ స్టేడియంలో డిసెంబర్ 19న ప్రారంభమైన ఈ బుక్‌ఫెయిర్ 29వ తేదీతో ముగియనుంది. ఈ బుక్ ఫెయిర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవగా.. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రులు, రాజకీయ ప్రముఖులు, ప్రముఖ రచయితలు సహా అనేక మంది విద్యార్థులు, యువత సందర్శిస్తున్నారు.

## సెల్‌ఫోన్ చూడొద్దని తల్లి మందలింపు.. విద్యార్థిని ఏం చేసిందంటే..!



**శాసనసభ / హైదరాబాద్ :**నేటి తరం పిల్లల తీరుపై మానసిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న కారణాలకే తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఉన్నత చదువులు చదువుతున్నా..భవిష్యత్ గురించి సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. దీంతో అర్థాంతరంగా తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కువైపోయాయి. తాజాగా కర్ణాటకలో ఇలాంటి సంఘటన చోటుచేసుకుంది.ఏ తల్లిదండ్రులైనా పిల్లల భవిష్యత్ మంచిగా ఉండాలని కోరుకుంటారు. వారి కోసం ఎన్నో కలలు కంటారు. వారి కోసం ఎంతగానో కష్టపడుతుంటారు. అంతేకాకుండా పెడదారిన పడుతుంటే సన్మార్గంలో పెడుతుంటారు. ఈ పరిణామంలో కొన్ని సార్లు సీరియస్ అవుతుంటారు. ఇదంతా కేవలం ప్రేమతోనే చేస్తుంటారు. కానీ కొంతమంది పిల్లలు మాత్రం అర్థం చేసుకోలేని స్థితిలో ఉంటారు. ఈ మధ్య పిల్లలను సెల్‌ఫోన్ అనే భూతం.. పిశాచిలా వెంటాడుతోంది. ఎప్పుడు చూసినా పిల్లలు మొబైల్‌కే అతుక్కుపోతున్నారు. ఈ పరిణామం చదువుపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అందుకోసమే మొబైల్‌కు దూరంగా ఉండాలని మందలిస్తుంటారు. ఈ ఘటనే ఓ తల్లికి గర్భశోకాన్ని మిగిల్చింది. ఫోన్‌తో ఎక్కువ సేపు ఉండొద్దని కన్నతల్లి మందలించింది. అంతే కుమార్తె ఆత్మహత్యాయత్నం చేసింది. చికిత్స పొందుతూ గురువారం ప్రాణాలు వదిలింది. ఈ ఘటన కర్ణాటకలోని శివమొగ్గ సమీపంలోని హారనహళ్లిలో జరిగింది.శివమొగ్గ సమీపంలోని హారనహళ్లికి చెందిన ధనుశ్రీ(20). బీఏ మొదటి సంవత్సరం చదువుతోంది. అయితే ఎక్కువ సేపు మొబైల్‌తోనే ఉంటుంది. దీంతో సెల్‌ఫోన్ వాడకాన్ని తగ్గించమని తల్లి మందలించింది. అంతే ధనుశ్రీ సోమవారం ఆత్మహత్యాయత్నం చేసింది. స్థానికులు హుటాహుటినా స్థానిక మెక్‌గాన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలు కావడంతో చికిత్స పొందుతూ గురువారం ప్రాణాలు వదిలింది. దీంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే పిల్లల మానసిక స్థితిపై మానసిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలతో మెరుగైన కమ్యూనికేషన్ అవసరం అని చెబుతున్నారు.

## బ్రేక్ ఫాస్ట్ లో పూరీ, వడ, గారెలు.. ఇలా ఆయిల్ ఫుడ్స్ తింటున్నారా? డేంజర్!



చాలామంది ఉదయం పూట రకరకాల అల్పాహారాలను తీసుకుంటూ ఉంటారు. అయితే ఉదయం అల్పాహారం తీసుకునేవారు ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని తీసుకోవడం మంచిది. మన శరీరానికి కావలసిన పోషకాలను ఇచ్చేది.

మన శరీర బరువు పెరగకుండా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చేది అయిన ఆహారాన్ని మాత్రమే అల్పాహారంగా తీసుకోవాలి.

**ఉదయం అల్పాహారంలో ఇవి తినొద్దు**

మనం తీసుకునే బ్రేక్ ఫాస్ట్ లో ప్రోటీన్లు, విటమిన్లు, పీచు పదార్థాలు, క్యాల్షియం తదితర అన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలి. అయితే ఈ విషయంలో చాలామంది శ్రద్ధ పెట్టడం లేదు. ఏది పడితే అది తింటూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఉదయం అల్పాహారంలో ఏది పడితే అది తినడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా బయట నుంచి తీసుకువచ్చిన అల్పాహారాన్ని తినడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు.

**ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో ఆయిల్ ఫుడ్ తింటే డేంజర్**

చాలామంది తమ బ్రేక్ ఫాస్ట్ లో ఆయిల్ ఫుడ్స్ ను ఎక్కువగా తీసుకుంటారు. పూరి, వడ, బోండా ఇలా ఎక్కువ నూనెలో తయారు చేసిన వాటిని అల్పాహారంగా తింటూ ఉంటారు. ఉదయం పూట ఆయిల్ ఫుడ్స్ ని ఎక్కువగా తినడం వల్ల మన శరీర మెటబాలిజం తగ్గిపోతుంది. అంతేకాదు అది మన శరీరం పైన చాలా దారుణంగా పనిచేస్తుంది.

**బయట ఆయిల్ ఫుడ్స్ తినొద్దు .. రీజన్ ఇదే**

ఆయిల్ ఫుడ్స్ ఎక్కువగా తినేవారిలో శరీరం పనితీరు మందగిస్తుంది. బద్ధకంగా అనిపిస్తుంది. శరీరం హెవీగా అనిపించడం మాత్రమే కాకుండా ఏ పని చేయాలన్నా ఇబ్బందిగా అనిపిస్తుంది. ఇక ఆయిల్ ఫుడ్స్ తినేవాళు బయట ఫుడ్స్ తినడం మరింత డేంజర్. ఎందుకంటే బయట పూరి, బోండా, వడ తయారు చేసే ఆయిల్ ఒకసారి వాడిన తర్వాత పదే పదే ఉపయోగిస్తారు.

**అనేక జబ్బులు వచ్చే ఛాన్స్**

అటువంటి నూనెలతో చేసిన ఫుడ్స్ ఎక్కువగా తినడం వల్ల హార్ట్ ఎటాక్స్, ఫ్యాటీ లివర్ సమస్య, షుగర్, క్యాన్సర్ వంటి అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆయిల్ ఫుడ్స్ బయట తినడం అస్సలు మంచిది కాదు. ఇక బ్రేక్ ఫాస్ట్ లో తినడం ఏమాత్రం సూచించదగింది కాదు.

**బ్రేక్ ఫాస్ట్ లో ఈ ఫుడ్స్ తో జాగ్రత్త**

అప్పుడప్పుడు పూరి, బోండా, వడా లాంటివి తినవచ్చు, కానీ వాటిని ఇంట్లోనే ఫ్రెష్ ఆయిల్ తో తయారు చేసుకుని తింటే మంచిది. అలా కాకుండా బయట ఇష్టారాజ్యంగా తింటే మాత్రం ఖచ్చితంగా ఆసుపత్రిలో చేరాల్సి వస్తుంది. కనుక బ్రేక్ ఫాస్ట్ లో ఈ ఫుడ్స్ తో జాగ్రత్త.

## బియ్యాన్ని నానబెట్టి వండుతున్నారా?

బియ్యం మన రోజువారీ ఆహారంలో ప్రధాన భాగం. బియ్యాన్ని నానబెట్టి వండడం అనేది ఆరోగ్యకరమైన అలవాటు. ఇది శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. బియ్యాన్ని నానబెట్టడం వల్ల పోషకాలు మెరుగుపడటమే కాకుండా, వంట సమయంలో సమయాన్ని కూడా తగ్గించవచ్చు.ఈ విధానం పురాతన కాలం నుండి అనుసరిస్తున్నారు. ఇక్కడ, బియ్యాన్ని నానబెట్టి వండడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను చూద్దాం.

**1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:**

బియ్యంలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఉంటాయి, వీటిని శరీరం జీర్ణం చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. బియ్యాన్ని నానబెట్టినప్పుడు, ఈ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు సాధారణ చక్కెరలుగా విచ్ఛిన్నమవుతాయి. దీనివల్ల జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ముఖ్యంగా మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 2018లో 'జర్నల్ ఆఫ్ ఫుడ్ ఇంజనీరింగ్'లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, బియ్యాన్ని నానబెట్టి వండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని, మలబద్ధకం సమస్యలు తగ్గుతాయని కనుగొన్నారు.

**2. పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది:**

బియ్యంలో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొన్ని ఖనిజాలను, ముఖ్యంగా ఇనుము, జింక్ మరియు కాల్షియంను శరీరం గ్రహించడాన్ని నిరోధిస్తుంది. బియ్యాన్ని నానబెట్టడం వల్ల ఫైటిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి, తద్వారా శరీరం ఈ పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహించగలుగుతుంది.

**3. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది:**

బియ్యాన్ని నానబెట్టి వండటం వల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తగ్గుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతాయో కొలిచే ఒక కొలమానం. తక్కువ %+×% కలిగిన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారు నానబెట్టిన



బియ్యాన్ని తీసుకోవడం మంచిది.

**4. వంట సమయాన్ని తగ్గిస్తుంది:**

బియ్యాన్ని నానబెట్టడం వల్ల అవి నీటిని గ్రహిస్తాయి, దీనివల్ల అవి త్వరగా ఉడుకుతాయి. ఇది సమయాన్ని మరియు శక్తిని ఆదా చేస్తుంది. ముఖ్యంగా బిజీగా ఉండే వారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**5. అక్రిలమైడ్ స్థాయిలను తగ్గిస్తుంది:**

అక్రిలమైడ్ అనేది అధిక ఉష్ణోగ్రతల వద్ద కొన్ని ఆహారాలలో ఏర్పడే ఒక రసాయనం. కొన్ని అధ్యయనాల ప్రకారం ఇది ఆరోగ్యానికి హానికరం. బియ్యాన్ని నానబెట్టడం వల్ల అక్రిలమైడ్ స్థాయిలు తగ్గుతాయని కనుగొన్నారు.

**6. అన్నం రుచిని మెరుగుపరుస్తుంది:**

నానబెట్టిన బియ్యం వండిన తర్వాత మరింత మృదువుగా మరియు తేలికగా ఉంటాయి. ఇది అన్నం రుచిని కూడా మెరుగుపరుస్తుంది.

**బియ్యాన్ని ఎలా నానబెట్టాలి:**

బియ్యాన్ని శుభ్రంగా కడగాలి. తగినంత నీటిలో బియ్యాన్ని వేసి కనీసం 30 నిమిషాలు నానబెట్టాలి. సాధారణంగా, బియ్యాన్ని 30 నిమిషాల నుండి 2 గంటల వరకు నానబెట్టవచ్చు. కొన్ని రకాల బియ్యానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. నానబెట్టిన నీటిని వంపేసి, బియ్యాన్ని సాధారణంగా వండాలి. అయితే బియ్యాన్ని ఎక్కువసేపు నానబెడితే అందులోని కొన్ని పోషకాలు నీటిలో కరిగిపోయే అవకాశం ఉంది. కాబట్టి, సరైన సమయం పాటించడం ముఖ్యం. బియ్యాన్ని నానబెట్టడం అనేది ఒక సులభమైన ప్రక్రియ, కానీ ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాబట్టి, మీ ఆహారంలో ఈ అలవాటును చేర్చుకోవడం మంచిది.

## చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?



ప్రస్తుతం జోమాటో, స్విగ్గీ లాంటివి అందుబాటులోకి వచ్చిన తర్వాత కూర్చున్న చోట నుంచే ఆహారం మనకు అందుబాటులోకి వచ్చేస్తోంది. కాలు కదిపే పనికూడా లేదు.రోజురోజుకు మాంసాహారం తినేవారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. శాఖాహారం అంటే చిన్నచూపుగా చూస్తున్నారు. స్నేహితులతో కలిసి పార్టీ చేసుకోవాలన్నా, చివరకు ఇంట్లో శుభకార్యం ఉన్నా మాంసాహారమే పెడుతున్నారు. కొంతవరకే బాగుంటుంది మాంసాహారం తినడం. ఎక్కువగా తిన్నా అనారోగ్యమే కలుగుతుంది.చికెన్ అయినా, మటన్ అయినా అందరూ లివర్ తింటుంటారు. దానివల్ల ఉపయోగాలు తెలుసుకుందాం. **అత్యంత ధనిక ఆహారం :** మటన్ లివర్ ఐరన్‌కు అత్యంత ధనిక ఆహారం. రక్తహీనతను నివారించడానికి, శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేయడానికి ఎంతో అవసరం. విటమిన్ బి12 రోగ నిరోధక శక్తిని పెంచడంలో, నరాల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మటన్ లివర్ లో ఇది ఉంది. విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యానికి, చర్మం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మటన్ లివర్‌లో విటమిన్ ఎతో పాటు, ఇతర కొవ్వు కరిగే విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మటన్ లివర్ జింక్, కాపర్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు నిలయం. ఈ ఖనిజాలు ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరచడంలో, శరీరంలోని వివిధ రసాయన ప్రక్రియలను సమతుల్యం చేయడంలో సహాయపడతా యి.**ఐరన్ అధికంగా ఉంటుంది :** ఐరన్ అధికంగా ఉండటం వల్ల, రక్తహీనతతో బాధపడే వారికి మటన్ లివర్ అద్భుతమైన ఆహారం. ఇందులో ఉండే విటమిన్ బి12 రోగ నిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. మటన్ లివర్‌లోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు, మరమ్మతుకు ఎంతో అవసరం. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. మటన్ లివర్‌లో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు తక్కువ మొత్తంలో తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకుని తినాలి. గర్భవతులు మరియు పాలిచ్చే తల్లులు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. మటన్ లివర్ ఎంత పోషకాల గని అయినా మితంగా తినడమే మంచిదని వైద్యులు, పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

## ఇండియాలో మహిళలు ఏ వయసులో వర్జినిటీ కోల్పోతున్నారు తెలుసా..?

మహిళా వర్జినిటీ అనే పదం సమాజంలో చాలా కాలంగా చర్చనీయాంశంగా ఉంది. ఇది మహిళల శరీరాలను, లైంగికతను గురించి సమాజం ఏ విధంగా భావిస్తుందో ప్రతిబింబిస్తుంది.అయితే, ఈ భావన శాస్త్రీయంగా, సామాజికంగా, సాంస్కృతికంగా చాలా సంక్లిష్టమైనది.ముఖ్యంగా మహిళల విషయంలో, కన్యత్వం అనేది హైమెన్ అనే పలుచటి పొర యొక్క ఉనికితో ముడిపడి ఉంటుంది అని చాలా కాలంగా భావించేవారు.ఇదిలా ఉంటే..ఇండియాలో పెళ్లికి ముందే వర్జినిటీ కోల్పోయే వారి సంఖ్య ఎక్కువ అవుతుందని ఓ అధ్యయనం చెబుతోంది. ఒక అధ్యయనం ప్రకారం, భారతీయ మహిళలు సగటున 22.9 సంవత్సరాల వయస్సులో కన్యత్వాన్ని కోల్పోతారని తెలిసింది. ప్రపంచవ్యాప్తంగా, కన్యత్వాన్ని కోల్పోయే సగటు వయస్సు 17.4 సంవత్సరాలు.గత కొన్ని దశాబ్దాలలో భారతీయ సమాజంలో చాలా మార్పులు వచ్చాయి. విద్య, ఆర్థిక స్థితి, సామాజిక అవగాహన పెరగడం వల్ల యువత తమ జీవితాలపై స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు.దీని వల్ల కన్యత్వాన్ని కోల్పోయే వయస్సులో కూడా మార్పులు వచ్చే అవకాశం ఉంది. యువతీయువకులే ఇల్లీగల్ ఎఫైర్స్ పెట్టుకోవడంలో ముందుంటున్నారు.ఈ అధ్యయనంలో పురుషుల కంటే మహిళలే ఎక్కువ మందితో సెక్స్ చేసినట్లు తెలిపారు. సెక్స్ కోరికలు తీర్చుకోవడంలో పట్టణ మహిళలకంటే గ్రామీణ స్త్రీలు ముందున్నారని ఈ అధ్యయనంలో తేటతెల్లం అయింది. విలేజ్ యువతులు 18 ఏళ్లకు, టౌన్ అమ్మాయిలు 20



ఏళ్లకు సెక్స్ చేస్తారని తెలిపింది. కొంత బాలికలు కౌమర దశలోనే పాఠశాల ఏజ్‌లో శృంగారంలో పాల్గొన్నట్లు వెల్లడించారు.

**కొన్ని ముఖ్యమైన అంశాలు:**

సగటు వయస్సు అనేది ఒక అంచనా మాత్రమే. ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా ఉంటాడు మరియు వారి స్వంత నిర్ణయాలు తీసుకుంటాడు.సమాజం, కుటుంబం, మతం వంటి అనేక కారకాలు వ్యక్తుల లైంగిక నిర్ణయాలపై ప్రభావం చూపుతాయి.లైంగిక సంబంధాలకు ముందు ఆరోగ్యం గురించి సరైన సమాచారం తెలుసుకోవడం చాలా ముఖ్యం.లైంగిక సంబంధం ఒక సంతోషకరమైన అనుభవం కావాలంటే, ఇద్దరు భాగస్వాములు ఒకరికొకరు ప్రేమ, గౌరవం, విశ్వాసంతో ఉండాలి.

**ముఖ్యమైన విషయం ఏమిటంటే:**

లైంగిక సంబంధాలు ఎప్పుడు, ఎలా ఉండాలనేది ప్రతి వ్యక్తి వ్యక్తిగత నిర్ణయం. సరైన సమాచారం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం సరికాదు.లైంగిక ఆరోగ్యం గురించి అవగాహన పెంచుకోవడం చాలా

## రొయ్యలు తిన్న తర్వాత వీటిని ఎట్టిపరిస్థితుల్లో తినొద్దు.. తిన్నారో..!



రొయ్యలు పోషక పదార్థాలతో నిండిన సముద్ర ఆహారం. ఇవి ప్రొటీన్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ బి12, జింక్, సెలీనియంతో పుష్కలంగా ఉండి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

అయితే, రొయ్యలు తిన్న తరువాత కొన్ని ఆహారాలను తినడం వల్ల శరీరంలో సమస్యలు తలెత్తవచ్చు. ఈ సమస్యలు ప్రధానంగా ఆహార సంపర్కాల వల్ల లేదా రసాయన చర్యల వల్ల వస్తాయి. కాబట్టి, రొయ్యలు తిన్న తరువాత తినకూడని ఆహారాల గురించి అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమైంది.

**రొయ్యలు తిన్న తర్వాత తినకూడని ఆహారాలు:**

**పాల ఉత్పత్తులు:** రొయ్యలు తిన్న వెంటనే పాలు, పెరుగు, వెన్న, చీజ్ వంటి పాల ఉత్పత్తులు తీసుకోకూడదు. రొయ్యలలో ప్రోటీన్లు , పాల ఉత్పత్తులలో కాల్షియం ఉంటాయి. ఇవి రెండు కలిసినప్పుడు కడుపులో అసౌకర్యం, అజీర్ణం, గ్యాస్, కడుపు నొప్పి మరియు వాంతులు వంటి సమస్యలు వస్తాయి. కొన్నిసార్లు ఇది తీవ్రమైన అలెర్జీ ప్రతిచర్యలకు కూడా దారితీయవచ్చు.

**సిట్రస్ పండ్లు:** నిమ్మ, నారింజ, ద్రాక్ష, ఇతర సిట్రస్ పండ్లను రొయ్యలు తిన్న తర్వాత తీసుకోకూడదు. సిట్రస్ పండ్లలో ఆమ్లాలు ఉంటాయి, ఇవి రొయ్యలలోని ప్రోటీన్లతో చర్య జరిపి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలు ఎదురవుతాయి.

**పిండి పదార్థాలు:** రొయ్యలు తిన్న తర్వాత అధికంగా పిండి పదార్థాలు ఉన్న ఆహారాలైన పాస్తా, బ్రెడ్, బంగాళాదుంపలు, బియ్యం వంటివి తీసుకోకూడదు. ఇవి జీర్ణక్రియను నెమ్మదింపజేస్తాయి. కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తాయి. పిండి పదార్థాలు , రొయ్యలు ఒకేసారి జీర్ణం కావడం కష్టం కావచ్చు. దీనివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు వస్తాయి.

**తీపి పదార్థాలు:** రొయ్యలు తిన్న వెంటనే స్వీట్లు, చాక్లెట్లు , ఇతర తీపి పదార్థాలు తినకూడదు. చక్కెర జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుంది. కడుపులో గ్యాస్ , అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

**చల్లటి పానీయాలు:** రొయ్యలు తిన్న తర్వాత చల్లటి పానీయాలు, ముఖ్యంగా సోడాలు, కూల్ డ్రింక్స్ తీసుకోకూడదు. చల్లటి పానీయాలు జీర్ణక్రియను మందగింపజేస్తాయి . కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తాయి.

**పుల్లని ఆహారాలు:** ఊరగాయలు, ఇతర పుల్లని ఆహారాలను రొయ్యలు తిన్న తర్వాత తీసుకోకూడదు. ఇవి కడుపులో ఆమ్లత్వాన్ని పెంచుతాయి. జీర్ణ సమస్యలను కలిగిస్తాయి.

**వేయించిన ఆహారాలు:** రొయ్యలు తిన్న తర్వాత మళ్ళీ నూనెలో వేయించిన ఆహారాలు తీసుకోకూడదు. ఇది జీర్ణక్రియకు మరింత భారం కలిగిస్తుంది . కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తుంది.

**ఎందుకు ఈ ఆహారాలు తీసుకోకూడదు?**

రొయ్యలలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి, ఇవి జీర్ణం కావడానికి కొంత సమయం పడుతుంది. పైన పేర్కొన్న ఆహారాలు కూడా జీర్ణక్రియకు ఎక్కువ సమయం తీసుకుంటాయి . రొయ్యలతో చర్య జరిపి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. అందుకే రొయ్యలు తిన్న తర్వాత కొంత సమయం వరకు ఈ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

**ఎంత సమయం విరామం తీసుకోవాలి?**

రొయ్యలు తిన్న తర్వాత కనీసం 2-3 గంటల వరకు పైన పేర్కొన్న ఆహారాలు తీసుకోకపోవడం మంచిది. మీ జీర్ణక్రియ వ్యవస్థపై ఆధారపడి ఈ సమయం మారవచ్చు.

**ఇతర జాగ్రత్తలు :** రొయ్యలు తాజాగా ఉన్నప్పుడే తినాలి. సరిగ్గా వండిన తర్వాత మాత్రమే తినాలి. అయితే అధిక మొత్తంలో రొయ్యలు తినకూడదు. మీకు రొయ్యలకు అలెర్జీ ఉంటే వాటిని పూర్తిగా నివారించడం మంచిది.

ఈ జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా, మీరు రొయ్యలు తిన్న తర్వాత వచ్చే జీర్ణ సమస్యలను నివారించవచ్చు. వాటిని ఆస్వాదించవచ్చు. మీకు ఏమైనా సందేహాలు ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## క్యాలీఫ్లవర్ తో ఆరోగ్య ప్రయోజనాలు కోకొల్లలు, తెలిస్తే వదిలిపెట్టరు!



నిజ జీవితంలో మనం తినే ఆకుకూరలు, కూరగాయలు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అలా ఆరోగ్య ప్రయోజనాలు ఇచ్చే వాటిలో క్యాలీఫ్లవర్ కూడా ఒకటి.ముఖ్యంగా ఈ శీతాకాలంలో వచ్చే క్యాలీఫ్లవర్ మన శరీరానికి కావలసిన బోలెడన్ని పోషకాలను ఇస్తుంది. మరి క్యాలీఫ్లవర్ తింటే ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అనేది ఇప్పుడు తెలుసుకుందాం **క్యాలీఫ్లవర్ లో ఫుల్ పోషకాలు :** క్యాలీఫ్లవర్ లో విటమిన్ సి, విటమిన్ బీ6, విటమిన్ కే, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, ఫైబర్ తో పాటు మన శరీరానికి ఉపయోగపడే ఎన్నో పోషకాలు ఉంటాయి. క్యాలీఫ్లవర్ ను ప్రతిరోజు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. క్యాలీఫ్లవర్ లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి.**క్యాలీఫ్లవర్ తో బీపీకి చెక్ :** క్యాలీఫ్లవర్ లో ఉండే ఆరోగ్యకరమైన మూలకాలు రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఫలితంగా మన గుండె ఆరోగ్యానికి కూడా మంచి జరుగుతుంది. బీపీ కంట్రోల్ లోకి వస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల బరువు కూడా అదుపులోకి వస్తుంది. క్యాలీఫ్లవర్ మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.**క్యాలీఫ్లవర్ తో టాక్సిన్స్ బయటకు :**క్యాలీఫ్లవర్ లో ఉండే ఫైబర్ మన జీర్ణ ప్రక్రియ సాఫీగా జరగడానికి దోహదం చేస్తుంది. మన శరీరంలోని టాక్సిన్స్ సులభంగా బయటకు పంపడానికి క్యాలీఫ్లవర్ దోహదం చేస్తుంది. క్యాలీఫ్లవర్ లో ఉండే సల్ఫర్ నైట్రేట్లు, యాంటీ ఆక్సిడేట్లు, గ్లూకోసినోలేట్స్ మన శరీరంలో అన్ని టాక్సిన్స్ ను బయటకు పంపడంలో కీలకంగా పనిచేస్తాయి. సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాల నుండి క్యాలీఫ్లవర్ మన చర్మాన్ని రక్షిస్తుంది.

## ప్రభాస్‌పై కిచ్చా సుదీప్ ఆసక్తికర వ్యాఖ్యలు



తన తదుపరి చిత్రం 'మ్యాక్స్' ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు కన్నడ నటుడు కిచ్చా సుదీప్."ప్రభాస్ మంచి వ్యక్తి. చాలా సింపుల్ పర్సన్. ఎలాంటి హడావుడి లేకుండా ప్రశాంత జీవితాన్ని కొనసాగిస్తుంటారు. సక్సెస్ లేదా ఫెయిల్యూర్ ఏది వచ్చినా ఆయన ఒకేలా ఉంటారు. కొంచెం కూడా గర్వం లేని వ్యక్తి" అని సుదీప్ తెలిపారు. అనంతరం ఆయన కోలీవుడ్ హీరో విజయ్ గురించి మాట్లాడారు. "విజయ్‌తో నేను గతంలో కలిసి వర్క్ చేశా. మా కాంబోలో 'పులి' (2015) విడుదలైంది. ఆ సమయంలో మేమిద్దరం పలు విషయాల గురించి చర్చించుకునేవాళ్లం. ఆయన ఎన్నో గొప్ప కలలు కంటుంటారు. వాటిని సాధించేందుకు శ్రమిస్తుంటారు. ఏది? ఎప్పుడు? ఎలా? సాధించాలనే విషయాల్లో ఆయన ఎంతో స్పష్టతతో ఉంటారు. ఆయనకు ఉన్నంత క్లారిటీ ఎవరికీ ఉండదు" అని కిచ్చా సుదీప్ తెలిపారు.కిచ్చా సుదీప్ హీరోగా విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించిన చిత్రం 'మ్యాక్స్'. వరలక్ష్మీ శరత్‌కుమార్, సునీల్, శరత్ లోహితస్య కీలక పాత్రల్లో నటించారు. కిచ్చా క్రియేషన్స్‌తో కలిసి వి క్రియేషన్స్ పతాకంపై కలైపులి ఎస్.థాను నిర్మించారు. యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్‌గా ఇది రూపుదిద్దుకుంది. ఎన్నో అంచనాల మధ్య నిర్మితమైన ఈ చిత్రం కన్నడ బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. కిచ్చా సుదీప్ యాక్టింగ్‌ను సినీ ప్రియులు మెచ్చుకుంటున్నారు. తమ చిత్రానికి ఇంగ్లీష్ టైటిల్ పెట్టడంపై ఇటీవల స్పందించారు.'ఇందులో చాలా వరకూ పేర్లు ఇంగ్లిష్‌లోనే ఎందుకు ఉన్నాయి? ప్రేక్షకులకు, ఇంటర్వ్యూలు చేసే వారికి నేను కన్నడ నటుడినని తెలుసు. కన్నడలో మాట్లాడుతున్నా. మన కర్ణాటకలో ఇంగ్లిష్ మీడియం స్కూల్స్ ఉన్నాయి. అందులో చదువుకుంటున్న వారు కన్నడిగులు. అసలు మీ సమస్య ఏంటి? ఏ ఫర్ యాపిల్ అని చెబుతారు. యాపిల్‌ను కన్నడలో ఏమంటారో చెప్పండి' అని అసహనం వ్యక్తం చేశారు.



## అలియాతో సినిమా చేయాలని అందరూ కోరుకుంటారు: దర్శకుడు వాసన్ బాలా


అలియాతో సినిమా చేయాలని దర్శకులంతా కోరుకుంటారని బాలీవుడ్ డైరెక్టర్ వాసన్ బాలా అన్నారు. ఆయన దర్శకత్వంలో అలియా 'జిగ్రా'లో నటించిన సంగతి తెలిసిందే.తాజాగా వాసన్ బాలా ఓ ఇంటర్వ్యూలో ఆమెతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. "ఇండస్ట్రీలో చాలామంది దర్శకులు అలియాతో వర్క్ చేయాలని భావిస్తారు. ఆమె దర్శకుడు చెప్పినట్లు చేస్తుంది. ఎప్పుడూ షాట్‌కు సిద్ధంగా ఉంటుంది. సన్నివేశాలను వివరించాల్సిన అవసరం ఉండదు. సైగలతో సన్నివేశం మొత్తాన్ని అర్థం చేసుకోగలదు. సాధారణంగా షూటింగ్ సమయాల్లో సెట్ అంతా సరదాగా ఉంటుంది. 'జిగ్రా'లో ఫన్నీ సన్నివేశాలు లేకపోవడంతో సెట్ అంతా ఒకరోజు గంభీరంగా ఉంది. అలియా రావడంతో అందరినీ నవ్వుతూ పలకరించి అక్కడి వాతావరణం మొత్తాన్ని మార్చేసింది" అని చెప్పారు.'ఆర్‌ఆర్‌ఆర్' డాక్యుమెంటరీ.. వారిని మెచ్చుకున్న రాజమౌళి 'జిగ్రా' సినిమా సమయంలో వాసన్ బాలాపై ఎన్నో విమర్శలు వచ్చాయి. యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద అనుకున్న ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో ఇలాంటి స్క్రిప్ట్‌ను నిర్మాత ఎలా అంగీకరించారనే కామెంట్స్ వినిపించాయి. వాటిపై వాసన్ బాలా స్పందిస్తూ.. "నేను రఫ్‌గా రాసుకున్న స్క్రిప్ట్‌ను కరణ్ జోహార్‌కు పంపాను. ఆయన దాన్ని చూడకుండా అలియాకు పంపించారు. కొంతసేపటికి నేను స్క్రిప్ట్ పంపానని చెప్పడానికి కరణ్‌కు కాల్ చేస్తే.. అప్పటికే దాన్ని అలియాకు పంపినట్లు చెప్పారు. తాను ఆ స్క్రిప్ట్‌తో సంతోషంగా లేనని కరణ్ అసహనం వ్యక్తంచేశారు. దానికి ఇంకా మెరుగులు దిద్దాల్సిఉందని అప్పుడే అలియాకు ఎందుకు పంపారని నేను అడగ్గా.. రెండు రోజుల్లో కలిసి పూర్తిగా మాట్లాడుకుందామని చెప్పారు. ఆశ్చర్యంగా అలియా ఆ సగం స్క్రిప్ట్ చదివే సినిమాను ఓకే చేశారు" అన్నారు.

## ఆర్‌ఆర్‌ఆర్' డాక్యుమెంటరీ.. వారిని మెచ్చుకున్న రాజమౌళి



బిహైండ్ అండ్ బియాండ్' కోసం వర్క్ చేసిన టీమ్‌ను ఉద్దేశించి దర్శకుడు రాజమౌళి తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.టీమ్ పనితనాన్ని ఆయన మెచ్చుకున్నారు. అందరూ అద్భుతంగా పని చేశారని అన్నారు."దాదాపు 13 ఏళ్ల క్రితం ప్రదీప్‌ను కలిశా. ఒక అభిమానిగా అతడు నాకు అప్పుడు తెలుసు. ఈరోజు ప్రదీప్‌తోపాటు వాల్స్ అండ్ ట్రెండ్స్‌లోని అతడి టీమ్ 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' కోసం ఎంతో వర్క్ చేశారు. మరో ఫ్యాన్ గర్ల్ శిరీష, వంశీ మంచి టాలెంట్ ఉన్న ఎడిటర్లు. 20టీబీ డేటాలో సరైన ఫుటేజ్‌ను కనుగొనడం అంత సులభమైన విషయం కాదు. సినిమా కంటే డాక్యుమెంటరీ చాలా ఎమోషనల్‌గా ఉందని వస్తోన్న ప్రశంసలే వారి ప్రతిభకు నిదర్శనం. టీమ్ విషయంలో చాలా గర్వంగా ఉన్నా. వీళ్లందరూ మరెన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటున్నా" అని రాజమౌళి పేర్కొన్నారు.అది సీజీ కాదు లైవ్ షాట్.. ఒకటి కాదు రెండు పులులతో షూట్: రాజమౌళి భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచదేశాలకు వ్యాప్తి చేసిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'. రామ్‌చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ చిత్రం 2022లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ (నాటు నాటు పాటకు) అవార్డు కూడా సొంతం చేసుకుంది. ఈ సినిమా చిత్రీకరణ విశేషాలను తెలియజేస్తూ ఇటీవల చిత్రబృందం 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' అనే డాక్యుమెంటరీ సిద్ధం చేసింది. తాజాగా ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. సినిమాలోని కీలక సన్నివేశాల చిత్రీకరణ, షూటింగ్‌లో చోటుచేసుకున్న సరదా మూమెంట్స్, నటీనటులు, దర్శక నిర్మాతల అనుభవాలతో ఈ డాక్యుమెంటరీ రూపుదిద్దుకుంది. దీనిని చూసిన ప్రతిఒక్కరూ టీమ్‌ను ఎంతగానో మెచ్చుకుంటున్నారు. సినిమాతో పోలిస్తే డాక్యుమెంటరీ ఎంతగానో మనసుని హత్తుకుందని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా, డాక్యుమెంటరీ విభాగంలో ఇది కనుక ఆస్కార్‌కు వెళితే తప్పకుండా అవార్డు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 'హరి హర వీర మల్లు' క్లైమాక్స్ సీక్వెన్స్ పై లేటెస్ట్ బజ్




టాలీవుడ్ లో భారీ అంచనాలున్న సినిమాల్లో పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీర మల్లు' ఒకటి. జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తోంది.ఈ చిత్రం ప్రస్తుతం ప్రొడక్షన్‌లో ఉంది. ఈ సినిమా గురించి అంతర్గత వ్యక్తులు ఆసక్తికరమైన వివరాలను వెల్లడించారు. పవన్ కళ్యాణ్ గ్రాండ్ ఎంట్రీ మచిలీపట్నం పోర్ట్ ఫైట్‌ను ప్రదర్శిస్తుంది. అయితే క్లైమాక్స్ యొక్క రెడ్ డ్రెస్ ఫైట్ సీక్వెన్స్ చిత్రీకరించడానికి 42 రోజులు పట్టింది.కీలకమైన యాక్షన్-ప్యాక్ సీక్వెన్స్‌లలో ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, రెజ్లింగ్ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సీన్స్, ప్రీ-ఇంటర్వెల్ మరియు ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్సులు మరియు క్లైమాక్స్ వార్ సీన్ ఉన్నాయి. గూస్‌బంప్-ప్రేరేపించే అంశాలతో ఈ విషయాలు పరిశ్రమ సర్కిల్‌లు ఉత్సాహంతో సందడి చేస్తున్నాయి. 8 నిమిషాల క్లైమాక్స్ సీక్వెన్స్‌లో వీఎఫ్ఎక్స్ కోసం 15 కోట్లు కేటాయించారు అని లేటెస్ట్ టాక్. బాలీవుడ్ ప్రముఖులు అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## 'సల్మాన్, మీరు డేట్ చేశారా?': నటిని ప్రశ్నించిన నెటిజన్



బాలీవుడ్ నటి ప్రీతి జింటాకు ఊహించని ప్రశ్న ఎదురైంది. సల్మాన్ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆమె ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. "మీ ఇద్దరూ ఎప్పుడైనా డేట్‌లో ఉన్నారా?" అని ప్రశ్నించాడు. దీనిపై ఆమె తనదైన శైలిలో బదులిచ్చారు. సల్మాన్ తనకు కుటుంబ సభ్యుడితో సమానం అని స్పష్టంచేశారు."మేమిద్దరం అస్సలు డేట్ చేయలేదు. తను నాకు కుటుంబ సభ్యుడితో సమానం. అలాగే నా భర్తకూ అతను మంచి స్నేహితుడు. నా సమాధానంతో మీరు ఆశ్చర్యానికి గురైతే నన్ను క్షమించండి" అని తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. నెటిజన్ తీరుపై పలువురు అసహనం వ్యక్తంచేశారు. పెళ్లైన తర్వాత ఒక నటిని ఇలాంటి ప్రశ్నలు వేయడం ఏమాత్రం సరికాదని హితవు పలికారు. అలాగే నటిని మెచ్చుకుంటున్నారు.1998లో విడుదలైన 'దిల్ సే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు ప్రీతి జింటా. ఎన్నో ప్రేమకథా చిత్రాల్లో యాక్ట్ చేసి సినీప్రియుల మది దోచారీ నటి. 'ప్రేమంటే ఇదేరా', 'రాజ కుమారుడు' వంటి చిత్రాలతో తెలుగువారికి చేరువయ్యారు. 2018లో విడుదలైన 'భయాజీ సూపర్‌హిట్' తర్వాత ఆమె సినిమాలకు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం 'లాహోర్ 1947' కోసం వర్క్ చేస్తున్నారు.'హర్ దిల్ జో ప్యార్ కరేగా', 'చోరీ చోరీ చుప్కే చుప్కే' వంటి హిందీ చిత్రాలతో ఆన్‌స్క్రీన్ జోడీగా మంచి పేరు తెచ్చుకున్నారు ప్రీతి జింటా, సల్మాన్‌ఖాన్. ఆయా చిత్రాల వల్ల వీరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది. ఈ క్రమంలోనే సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ప్రతి ఏడాది ఆమె విషెస్ తెలుపుతుంటారు. శుక్రవారం (సల్మాన్ ఖాన్ పుట్టినరోజు డిసెంబర్ 27) కూడా అదేవిధంగా పోస్ట్ పెట్టారు. పలు సందర్భాల్లో ఆయనతో దిగిన ఫొటోలను ఆమె షేర్ చేశారు. "హ్యాపీ బర్త్‌డే సల్మాన్. లవ్ యూ మోస్ట్. మిగిలిన విషయాలు మనం కలిసినప్పుడు చెబుతా. మనం కలిసి ఎన్నో ఫొటోలు దిగాలి. లేదంటే ఆ పాత ఫొటోలనే నేను ప్రతిసారీ పోస్ట్ చేస్తా" అని సరదాగా తెలిపారు. ఈ ఫొటోలు సినీప్రియుల దృష్టిని ఆకర్షించాయి.

## భారతదేశంలో 100 కోట్లకు చేరువలో ముఫాసా - ది లయన్ కింగ్




ది లయన్ కింగ్ భారతదేశంలో విజయవంతమైంది మొదటి వారంలో 74 కోట్లు వసూలు చేసింది. డిసెంబర్ 20, 2024న ఆంగ్లం, హిందీ, తమిళం మరియు తెలుగులో విడుదలైన ఈ లైవ్-యాక్షన్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన సమీక్షలను అందుకుంది.షారుఖ్ ఖాన్ (హిందీ), మహేష్ బాబు (తెలుగు), మరియు అర్జున్ దాస్ (తమిళం) చేసిన భారతీయ వాయిస్‌ఓవర్‌లు దాని ఆకర్షణను పెంచాయి. ఇంగ్లీషులో 26.75 కోట్లు, హిందీలో 25 కోట్లు, తెలుగులో 11.2 కోట్లు మరియు తమిళంలో 11.3 కోట్లు సంపాదించింది. బారీ జెంకిన్స్ దర్శకత్వం వహించిన "ముఫాసా: ది లయన్ కింగ్" లైవ్-యాక్షన్ ఫిల్మ్ మేకింగ్ మరియు ఫోటోరియల్ కంప్యూటర్-జెనరేటెడ్ ఇమేజరీని ఉపయోగించి కొత్త మరియు ప్రియమైన పాత్రలకు ప్రాణం పోసింది. ఈ చిత్రం ముఫాసా యొక్క ఎదుగుదల యొక్క పురాణగాథను చెబుతుంది.ఒక అనాథ పిల్లను, టాకా అనే సానుభూతిగల సింహాన్ని పరిచయం చేస్తుంది . లిన్-మాన్యుయెల్ మిరాండా యొక్క అసలైన పాటలు దాని మనోజ్ఞతను పెంచుతాయి. ముఫాసా: ది లయన్ కింగ్ క్రిస్మస్ సందర్భంగా ప్రాధాన్య ఎంపికగా ఉద్భవించింది.సినీపోలిస్ సినిమాల్లో అడ్వాన్స్ టిక్కెట్ విక్రయాలు జరిగాయి.కొత్త విడుదలలు ఉన్నప్పటికీ దాని విజయం కొనసాగుతుంది, దాని విస్తృత ఆకర్షణను ప్రదర్శిస్తుంది. ముఫాసాగా: ది లయన్ కింగ్ దాని సినిమాటిక్ రన్‌ను కొనసాగిస్తుంది దాని ఆకట్టుకునే బాక్సాఫీస్ ప్రదర్శన దృశ్యమాన కళాఖండంగా దాని స్థానాన్ని పదిలపరుస్తుంది. వాల్ట్ డిస్నీ పిక్చర్స్ ద్వారా నిర్మించబడిన ఈ చిత్రానికి బారీ జెంకిన్స్ దర్శకత్వం వహించారు. ముఫాసా: ది లయన్ కింగ్ 2019 హిట్ ది లయన్ కింగ్‌కి సీక్వెల్.

## నితీశ్ రెడ్డి సిక్సర్ల రికార్డు.. ఆస్ట్రేలియాలో తొలి భారత బ్యాటర్‌గా



ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీ లో తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి అద్భుతమైన ఆటతీరు కనబరుస్తున్నాడు.క్లిష్ట సమయాల్లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతూ జట్టుకు ఆపద్బాంధవుడిలా మారుతున్నాడు. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి నితీశ్ (105లిబీ 176 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) శతకం బాదేశాడు. దీంతో టీమ్‌ఇండియా ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో ఒక సిక్సర్ బాది ఈ పర్యటనలో ఎనిమిది సిక్సర్లు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియాలో ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. నితీశ్ కంటే ముందు విదేశీ బ్యాటర్లలో మైకేల్ వాన్ (2022-03), క్రిస్ గేల్ (2009-10) ఈ ఘనత సాధించారు. ఈ సెంచరీతో నితీశ్ మరో రికార్డు కూడా అందుకున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (87) పేరిట ఈ రికార్డు ఉండేది. ఇప్పుడు దానిని అధిగమించాడు.మెల్‌బోర్న్‌లో నితీశ్ సాధించిన సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుందని భారత స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ అన్నాడు. నితీశ్‌తోపాటు సుందర్ (50బీ 162 బంతుల్లో) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడిన విషయం తెలిసిందే. తొమ్మిదో స్థానంలో వచ్చిన సుందర్ నితీశ్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు శతకం (127 పరుగులు) భాగస్వామ్యం నిర్మించాడు. 'నితీశ్ రెడ్డి అద్భుతమైన ఆటగాడు. మానసికంగా చాలా దృఢంగా ఉంటాడు. ఎంసీజీ (మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియం)లో అతను చేసిన ఈ సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఏ పని అప్పగించినా వంద శాతం దానికి న్యాయం చేస్తాడు. అతను సెంచరీ చేయడం చూస్తుంటే మా అందరికీ చాలా ఆనందంగా ఉంది' అని వాషింగ్టన్ సుందర్ పేర్కొన్నాడు.

## అత్యంత చెత్త షాట్.. భారత డ్రెస్సింగ్ రూమ్‌కు రావొద్దు: పంత్‌పై గావస్కర్ అసహనం



అప్పటికే సగం వికెట్లు కోల్పోయిన జట్టును కాపాడాల్సిన బాధ్యత ఉన్నా సరే.. రిషభ్ పంత్ (28) ఏమాత్రం పట్టించుకోలేదు. తన మార్క్ షాట్లను ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు.బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య నాలుగో టెస్టు జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో బోలాండ్ బౌలింగ్‌లో ర్యాంప్ షాట్‌ను కొట్టేందుకు ప్రయత్నించి విఫలమైన రిషభ్ పంత్ ఔటయ్యాడు. దీంతో కామెంట్రీ బాక్స్‌లో ఉన్న భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. అత్యంత చెత్త షాట్ అంటూ అభివర్ణించిన సన్నీ.. పంత్‌ను భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లొద్దని వ్యాఖ్యానించాడు."స్టుపిడ్ షాట్.. స్టుపిడ్ షాట్. అతడు భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లొద్దు. ఇతర డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాలి. భారత ఇన్నింగ్స్‌లో అనవసర షాట్లు, రన్నింగ్ చోటుచేసుకున్నాయి. క్లిష్ట సమయాల్లో చెత్త షాట్లను ఆడాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆసీస్ కూడా ఊరించేలా బంతులు వేయడంతో భారత బ్యాటర్లు వికెట్లు ఇచ్చేశారు. అయితే, టెస్టుల్లో ఓర్పు చాలా కీలకం. ఇదేమీ టీ20 లేదా 50 ఓవర్ల క్రికెట్ కాదు.రిషభ్ పంత్ విషయాన్ని తీసుకొంటే.. ముందు అతడు ఇలాంటి షాట్లను ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ, అప్పుడు ఫీల్డర్లు థర్డ్‌మ్యాన్ దిశగా లేరు. ఆ తర్వాత అక్కడ ఫీల్డర్లను మోహరించారు. అలాంటప్పుడు పంత్ ఆచితూచి అలాంటి షాట్లను ఆడాలి. లెగ్‌సైడ్ కొడదామని భావించినా.. ఎడ్జ్ తీసుకొని ఆఫ్‌సైడ్ వెళ్లిపోయింది. ఇందులో కాస్త దురదృష్టం ఉన్నప్పటికీ.. ఇలాంటి షాట్ల ఎంపిక ఇప్పుడు అవసరం లేదు. ఇద్దరు ఫీల్డర్లను డీప్ ప్లేస్‌మెంట్‌లో పెట్టినప్పుడు మరోవిధంగా ఆడి ఉంటే బాగుండేది" అని గావస్కర్ వెల్లడించాడు.

## చాలా టెన్షన్‌కు గురయ్యా.. సెంచరీ తర్వాత నితీష్ రెడ్డి తండ్రి భావోద్వేగం..



టెస్టు క్రికెట్‌లో తొలి అడుగు వేసిన నితీష్ కుమార్ రెడ్డి.. భారత్‌కు 'ట్రబుల్‌షూటర్' పాత్ర పోషించాడు. నాలుగో టెస్టు మూడో రోజు సెంచరీతో ఆస్ట్రేలియా విజయ ఆశలపై నీళ్లు చల్లాడు.నితీష్ చేసిన105 పరుగుల చేశాడు. వర్షం కారణంగా మూడో రోజు ఆట త్వరగా ముగిసింది. ఈ నేపథ్యంలో భారత్ తొమ్మిది వికెట్లకు 358 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరు 474 పరుగులు.. అంటే భారత్ ఇంకా 116 పరుగులు చేయాల్సి ఉంది.
నితీష్ కుమార్ రెడ్డి సెంచరీ సందర్భంగా ఆసీస్ మాజీ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ నితీష్ తండ్రి ముత్యాల రెడ్డితో సంభాషించాడు. ఈ సందర్భంగా ముత్యాల రెడ్డి మాట్లాడుతూ.. తమ కుటుంబానికి ఇదొక ప్రత్యేకమైన రోజని సంతోషం వ్యక్తం చేశారు. తమ జీవితంలో ఈ రోజును అస్సలు మరిచిపోలేమన్నారు. 'నితీష్ 14 ఏళ్ల నుంచే క్రికెట్ ఆడుతున్నాడు. చాలా బాగా ఆడటం మొదలు పెట్టాడు. నా కుమారుడు చేసిన సెంచరీని ప్రత్యక్షంగా చూడటం మాటల్లో చెప్పలేపోతున్నాను. నితీష్ 99 పరుగుల చేసి క్రీజ్‌లో ఉన్నప్పుడు ఎంతో టెన్షన్ పడ్డాను. ఒక్క వికెట్ మాత్రమే మిగిలింది. సిరాజ్ కూడా బాగా ఆడాడు. ఎట్టకేలకు నా కుమారుడు సెంచరీ సాధించడం ఆనందంగా ఉంది" అని భావోద్వేగానికి గుయ్యారు.ఇదిలా ఉండగా.. భారత్ - ఆస్ట్రేలియా 5 మ్యాచ్‌ల బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో నాలుగో మ్యాచ్ మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతోంది. వర్షం, బ్యాడ్ లైట్ కారణంగా మూడో రోజు ఆట ముగిసింది. ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ లో 474 పరుగులకు ఆల్ అవుట్ అవ్వగా.. ఇక మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 9 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసింది. నితీష్ రెడ్డి సెంచరీతో అదరగొట్టగా.. 10 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 105 పరుగులు చేసి క్రీజులో ఉన్నాడు. మరోవైపు మహ్మద్ సిరాజ్ క్రీజ్ లో ఉన్నాడు. ఇక మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆతిథ్య జట్టు కంటే భారత్ ఇంకా 116 పరుగులు వెనుకబడి ఉంది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918